


# రాయలసీమ ద్రోహి సిఎం జగన్

- జగన్ పోవాలి.. సీమలో సిరులు పండాలి ! - మాజీ ఎమ్మెల్సీ గౌనివారి



కుప్పంరూరల్, జూలై 28 ప్రభాతవార్త : సిఎం జగన్‌రెడ్డి రాయలసీమ ద్రోహి అని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కుప్పం తెదేపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమలో ప్రాజెక్టులపై గత తెదేపా ప్రభుత్వం 12411కోట్లు ఖర్చు చేస్తే నాలుగేళ్లలో వైకాపా ప్రభుత్వం కేవలం 2011కోట్లు వ్యయం చేసిందన్నారు. ఒక్క జిఒతో రాయలసీమలో 102ప్రాజెక్టుల పనులు రద్దు చేశారని విమర్శించారు. రాయలసీమలో నీటి ఎద్దడి తీర్చేందుకు దివంగత ఎన్టీఆర్ తెలుగు గంగ, గాలేరు -నగరి, హంద్రీ-నీవా ప్రాజెక్టులు తెచ్చారన్నారు. తెదేపా పాలనలో రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు 68293కోట్లు ఖర్చు చేస్తే జగన్ ప్రభుత్వం 22165కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. తెలుగుగంగ ప్రాజెక్టుకు అతీగతీ లేకుండా పోయిందన్నారు. హంద్రీ-నీవా ప్రాజెక్టులో రామ కుప్పం వరకు నీటిని తరలించామన్నారు. గండికోట ప్రాజెక్టుకు భూసేకరణ చేసి పులివెందులకు నీళ్లు ఇచ్చామన్నారు. వైకాపా నేతలు ప్రాజెక్టుల్లోని మట్టి, ఇసుక అమ్ముకుంటున్నారన్నారు. పాలకుల ఇసుక దోపిడీతోనే అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి అరవైమంది జలసమాధి అయ్యారని విమర్శించారు. రాయలసీమ కరువు తీవ్రత తతౌలగించి అభివృద్ధి ప్రాజెక్టుకు 35వేల కోట్లకు టెండర్లు పిలిచారని ఈ వ్యవహారం పెద్ద దోపిడీ అని విమర్శించారు. సమావేశంలో నేతలు రాజ్‌కుమార్, సాంబశివం, సత్యేంద్రశేఖర్, కాణిపాకం వెంకటేష్, ఆర్ముగం, రాజగోపాల్, నరేష్ పాల్గొన్నారు.

# రేపే రాకెట్ ప్రయోగం

**- అంతరిక్ష పరిశోధనలో మరో చరిత్రకు ఇస్రో ముందడుగు - పిఎస్ఎల్వి సి-56 రాకెట్‌లో నాలుగో దశ మరింత కిందికి - ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్ - అంతరిక్ష వ్యర్థాల నిర్మూలనకే ఈ పరిశోధన - ఏడు సింగపూర్ ఉపగ్రహాలతో రోదశి పయనం - నేటి ఉదయం 5గంటల నుంచి కౌంట్‌డౌన్ ప్రారంభం**

శ్రీహరికోట (తడ), జూలై 28 ప్రభాతవార్త : అంతరిక్ష పరిశోధనలో ఎప్పటికప్పుడు కొత్త తరహా ప్రయోగాలు చేపడుతున్న ఇస్రో మరో సరికొత్త పరిశోధనకు సిద్ధమైంది. ఆదివారం ఉదయం జరగనున్న పిఎస్ఎల్వి సి-56 రాకెట్‌లో డీఆర్బిటింగ్ ఎక్స్ పెరిమెంట్ చేస్తున్నారు. ఈ రాకెట్ నాలుగో దశ ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత మరింత కిందికి దిగేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఇటీవల అంతరిక్షంలో వ్యర్థాల సమస్య ప్రపంచ శాస్త్రవేత్తలకు సైతం ఇబ్బంది కలిగిస్తోంది. ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత అదే ప్రాంతంలో నాలుగో దశ పరిభ్రమిస్తుండటం వల్ల లేదా ఒకచోటే ఉండటం వల్ల ఆ మార్గంలో తిరిగే ఉపగ్రహాలకు అడ్డంకి ఏర్పడుతోంది. ఫలితంగా అంతరిక్షం లోనే కొన్నిసార్లు ఢీకొనడం, ఉపగ్రహాల కాలపరిమితి ముందే తీరిపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. దీన్ని కొంత అడ్డుకునేందుకు అంతరిక్ష పరిశోధకులు కొన్ని కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా మన పిఎస్ఎల్వి సి-56 రాకెట్ నాలుగో దశ పని పూర్తయిన తర్వాత కిందికి తీసుకొచ్చి భూమికి ఎటుచూసినా 300 కిలోమీటర్ల దూరంలో చేరేలా పరిశోధన చేస్తున్నారు. వృత్తాకార కక్ష్యలో ఇది ఆ స్థానంలో పరిభ్రమిస్తుంది. భూమి ఆకర్షణ శక్తికి దగ్గరగా ఉండటం వల్ల కొద్దిరోజులు తిరిగి పడిపోయే అవకాశం కూడా ఉంది. దీనివల్ల ఉపగ్రహాలకు అడ్డంకి లేకుండా ఉంటుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు.

**రేపే రాకెట్ ప్రయోగం:**

శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఆదివారం ఉదయం 6.30 గంటలకు పిఎస్ఎల్వి సి-56 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్‌లో సింగపూర్ దేశానికి చెందిన ఏడు ఉపగ్రహాలను వారు కోరుకున్న నిర్ణీత కక్ష్యలోకి చేర్చడం ద్వారా ఇస్రో వాణిజ్య లాభాలను ఆర్జించనుంది. ఈ ఏడు ఉపగ్రహాల బరువు 422.5 టన్నులు మాత్రమే. తక్కువ బరువు గల ఉపగ్రహాలను ప్రయోగిస్తున్న కారణంగా కోర్ అలాన్ తరహాలో స్ట్రాపాన్లు లేకుండా ఈ రాకెట్‌ను నిర్మించారు. పిఎస్ఎల్వి సిరీస్‌లో ఇది 58వ ప్రయోగం కాగా, కోర్ అలాన్ తరహాలో 17వ ప్రయోగం. ఇందులో సింగపూర్ దేశానికి చెందిన ఏడు ఉపగ్రహాలలో డిఎస్-ఎస్ఎఆర్ ముఖ్యమైనది. సింగపూర్‌లోని ఎస్టి ఇంజనీరింగ్ వారు దీన్ని రూపొందించారు. అక్కడి స్పేస్ ఏజన్సీతో కలిసి రూపొందించిన ఈ ఉపగ్రహం రాత్రిపగలు కూడా స్పష్టమైన చిత్రాలు తీసి శాస్త్రవేత్తలకు పంపించే సామర్థ్యం కలిగి ఉంది. ఒక మీటరు రిజల్యూషన్‌తో ఫొటోలు తీయగల ఈ ఉపగ్రహం సింగపూర్ దేశానికి సుదీర్ఘకాలం సేవలు అందిస్తుందని నమ్ముతున్నారు. ఈ



శ్రీహరికోటలో ప్రయోగానికి సిద్ధంగా ఉన్న పిఎస్ఎల్వి సి-56 రాకెట్

నాలుగవ దశలో ద్రవ ఇంధనం నింపుతారు. రెండవ దశలో 41 టన్నులు, నాలుగవ దశలో 1.6టన్నుల ద్రవ ఇంధనాన్ని నింపడంతో పాటు రాకెట్‌లోని అన్ని వ్యవస్థలను సరి చూసుకొని ప్రయోగాన్ని చేపడతారు. పిఎస్ఎల్వి సి-56 రాకెట్‌లోని మొదటి దశ 139 టన్నుల ఘన ఇంధనంతో, మూడవ దశ 7.65 టన్నుల ఘన ఇంధనంతో ఇప్పటికే నింపి ఉన్నారు. ప్రయోగ సమయంలో ఈ రాకెట్ 44.4 మీటర్ల ఎత్తు కలిగి ఉంది. ప్రయోగం జరిగిన తర్వాత 535 సెకన్ల వ్యవధిలో ఏడు ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలో ప్రవేశపెట్టాల్సి ఉంది. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ సహకారంతో ఇస్రో ప్రయోగిస్తున్న ఈ రాకెట్ పూర్తిగా కమర్షియల్ అయినప్పటికీ మన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పడానికి డీఆర్బిటింగ్ ఎక్స్ పెరిమెంట్ చేస్తోంది. ఈ పరిశోధనలోనూ ఇస్రో శాస్త్రవేత్తలు విజయం సాధించాలని దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

ఉపగ్రహం బరువు 352 కిలోలు కాగా, దీన్ని రాడార్ ఇమేజింగ్ ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్‌గా అక్కడి శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. భూమి నుంచి 535 కిలోమీటర్ల లోఎర్త్ ఆర్బిట్‌లో డిఎస్‌సార్‌తో పాటు మరో ఆరు ఉపగ్రహాలను ఒకే కక్ష్యలో చేరుస్తున్నారు. ఇందులో నాన్‌యంగ్ టెక్నలాజికల్ యూనివర్శిటీ (ఎన్‌టియు) కు చెందిన ఆర్కేడ్, వెలాక్స్ఎఎం, స్కూబ్-2 అనే ఉపగ్రహాలు ఉన్నాయి. ఇవి కాకుండా ఎలైనా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఓఆర్‌బి-12, స్ట్రైడర్, ఎన్‌యుఎస్‌కు చెందిన గెలాషియా-2, సింగపూర్‌లోని న్యూస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన నులియన్ ఉపగ్రహాలు కూడా ఉన్నాయి.

**రెండు దశల్లో ద్రవ ఇంధనం :**

శనివారం ఉదయం ఐదు గంటలకు ఈ రాకెట్ ప్రయోగానికి సంబంధించి కౌంట్‌డౌన్‌ను ప్రారంభించనున్నారు. ఈ ప్రక్రియలో రెండవ దశ,



చెంగాళ్ళమ్మ ఆలయంలో రాకెట్ ప్రయోగం విజయవంతానికి పూజలు నిర్వహించిన ఇస్రో చైర్మన్

కులాలకు, పార్టీలకు అతీతంగా...

# సంక్షేమ పథకాలు

**-సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున**



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

చిల్లకూరు, జులై 28 ప్రభాతవార్త : రాష్ట్రంలో పార్టీలకు, కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడం జగన్మోహన్‌రెడ్డికే సాధ్యమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. శుక్రవారం చిల్లకూరు గ్రామంలో ఏర్పాటైన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో కోటి 91 లక్ష రూపాయిలతో నాబార్డు నిధులతో నూతనంగా నిర్మించిన అదనపు మౌళిక వసతుల 8 గదుల భవనాన్ని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్, ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, మేరగ మురళీలతో కలిసి ప్రారంభించి శిలా ఫలకం ఆవిష్కరించారు. ముందుగా మంత్రి రావడంతో ప్రిన్సిపాల్ మీరా సాహెబ్ సిబ్బంది, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చిల్లకూరు లోని గురుకుల పాఠశాలను 1954లో నిర్మించడం జరిగిందని ఇటీవల ఈ పాఠశాలకు రావడం, ఇక్కడ పరిస్థితులను పరిశీలించాక కనీస మౌళిక వసతులు లేవని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళడంతో ఆర్డిఓ కిరణ్ కుమార్ చొరవ తీసుకొని మౌళిక వసతులు చేపట్టారన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ఆయన అడుగు జాడల్లోనే రాష్ట్ర ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. గురుకుల పాఠశాలలో మరిన్ని మౌళిక వసతులు కావాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జడ్పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, స్వఛ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పొణకా దేవసేనమ్మ, డిఎస్పి సూర్యనారాయణరెడ్డి, డిసిఓ విజయభారతి, ఆర్డివో కిరణ్ కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ కొట్టు గోవర్ధన్, సిఇసి సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, కన్వీనర్ అన్నంరెడ్డి పరందామంరెడ్డి, కోట, వాకాడు, చిల్లకూరు, చిట్టమూరు మండలాల జడ్పిటిసిలు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఫేస్‌బుక్ పరిచయం..,

# శ్రీలంక యువతితో వివాహం

-గడువు ముగిసిన వీసా !



విఘ్నేశ్వరి, లక్ష్మణ్

వి.కోట, జులై 28 ప్రభాతవార్త : ప్రేమకు సరిహద్దులు, ఎల్లలు లేవు అని ఇప్పటికే నిరూపితమైంది. ఈ బాటలోనే వి.కోటకు చెందిన యువకుడు శ్రీలంక దేశంకు చెందిన యువతిని వివాహం చేసుకున్న సంఘటన శుక్రవారం వెలుగుచూసింది. అయితే ఆ యువతి పాస్‌పోర్ట్ గడువు ముగిసిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ ని ఆశ్రయించారు. ఈసంఘటనకు సంబంధించి స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. వి.కోట మండలం ఆరిమాకులపల్లికి చెందిన లక్ష్మణ్‌కు ఆరేళ్ల క్రితం ఫేస్‌బుక్ యాప్‌లో శ్రీలంక దేశం కొలంబో సమీపంలోని బొలగుండుకు చెందిన విఘ్నేశ్వరి పరిచయమైంది. వీరి పరిచయం కాస్త ప్రేమకు దారి తీసింది. ఈ నేపథ్యంలో విఘ్నేశ్వరి ఈనెల 8వతేది టూరిజం వీసా తీసుకుని ఇండియాలో అడుగుపెట్టింది. 9వతేది విఘ్నేశ్వరి, లక్ష్మణ్‌లు వివాహం చేసుకున్నట్లు తెలిసింది. అప్పటినుంచి వీరిద్దరూ ఆరిమాకులపల్లిలోనే నివాస ం ఉంటున్నారు. అయితే విఘ్నేశ్వరి తీసుకున్న టూరిస్ట్ వీసా గడువు ఈనెల 15వతేదీతో ముగిసిందని సమాచారం. ఈ విషయం వి.కోట పోలీసు లకు తెలియడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి లక్ష్మణ్, విఘ్నేశ్వరిలను చిత్తూరు ఎస్పీ కార్యాలయంకు తీసుకెళ్లి విచారించినట్లు సమాచారం. ఈ ప్రేమ జంట వ్యవహారం ఎలాంటి మలుపు తిరుగుతుందో వేచి చూడాలి.

-పట్టించుకోని అధికార యంత్రాంగం

# ఏరులై పారుతున్న పాండిచ్చేరి మద్యం!



పుత్తూరు, జూలై 28 ప్రభాతవార్త : పుత్తూరులో పాండిచ్చేరి మద్యం ఏరులై పారుతోంది. కొంచెం ధర తక్కువ, సరుకు బాగుండడంతో అధిక శాతం మద్యం ప్రియులు పాండిచ్చేరి మద్యం కొనుగోలు వైపే మొగ్గు చూపుతున్నారు. దీనిని అరికట్టాల్సిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఇబి), పోలీసులు చూసీచూడనట్టుగా వదిలేస్తున్నట్టు కనిపిస్తోంది. పాండిచ్చేరి నుంచి లారీలు, కంటైనర్ల ద్వారా అక్రమంగా నగరికి సరఫరా అవుతున్న ఈ మద్యం అక్కడ నుంచి పుత్తూరుకు సరఫరా అవుతోంది. పుత్తూరులో నాలుగు ప్రాంతాల్లో రహస్య ఔట్‌లెట్‌లు వున్నట్టు మద్యం ప్రియులు చెబుతున్నారు. ఆర్డిఎం థియేటర్, స్వర్ణ ప్లాట్ల వద్ద తదితర నాలుగు చోట్ల పాండిచ్చేరి మద్యాన్ని బహిరంగంగానే విక్రయిస్తు న్నారు. రాష్ట్రానికి చెందిన మద్యం నాసిరకంగా వుందని చాలా కాలంగా అనుకుంటున్న నేపథ్యంలో పాండిచ్చేరి మద్యం బాగా సేల్ అవుతోంది. స్విగ్గి, అమెజాన్ కంపెనీలు సరుకులను డోర్ డెలివరీ చేసినట్టుగా పట్టణంలో కొందరు రియల్టర్లు, రాజకీయ నాయకుల ఇళ్లకు మద్యం బాటిళ్లను డోర్ డెలివరీ కూడా చేస్తున్నారు. కొరియర్ నెపోలియన్, మ్యాన్సన్ హౌస్, రెడ్ లేబుల్‌తో పాటు పాండిచ్చేరికి చెందిన కొన్ని బ్రాండ్ల అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయి. పుత్తూరు నుంచి తిరుపతికి కూడా ఈ మద్యం సరఫరా అవుతోంది. కొంత మంది 10 నుంచి 15 బాటిళ్ల కొంటున్నారు. కొందరైతే అడ్వాన్స్‌గా బాటిళ్లను ఆర్డర్ కూడా ఇస్తున్నారు. దీని వల్ల రాష్ట్రానికి చెందిన మద్యం అమ్మకాలు తగ్గిపోయి రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లుతోంది. ఇదే విధంగా బెంగళూరు నుంచి కూడా పుత్తూరుకు కర్ణాటక మద్యం వస్తోంది. మూడు పువ్వులు, ఆరు కాయలుగా అక్రమ మద్యం వ్యాపారం సాగుతున్నా పట్టించుకునే అధికారులే లేరు.

**మామూళ్లే కారణమా?**

గతేడాది ఈ అక్రమ మద్యం విషయమై ఎస్ఇబి అధికారులు దాడి చేసి సుమారు 200ఫుల్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అప్పట్లో ఈ మద్యాన్ని ధ్వంసం చేసినట్టు దాఖలాలు లేవని ఆరోపణలు వచ్చాయి. మూడు నెలల క్రితం తిరుపతికి చెందిన ఎస్ఇబి ఉన్నతాధికారి సమక్షంలో పుత్తూరు ఎక్సైజ్ స్టేషన్‌లో పత్రికా ముఖంగా అక్రమ మద్యాన్ని ధ్వంసం చేశారు. అందులో దాదాపుగా అన్ని క్వార్టర్ బాటిళ్లే వున్నాయి. అయితే గతేడాది స్వాధీనం చేసుకున్న పాండిచ్చేరి అక్రమ మద్యం బాటిళ్ల ధ్వంసం చేశారో, లేదో తెలియడం లేదు. బహిరంగంగా పాండిచ్చేరి, కర్ణాటక మద్యం పుత్తూరులో ప్రవహిస్తున్న ప్పటికీ మామూళ్ల అందడం వల్లే ఎస్ఇబి, పోలీస్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వున్నాయి. ఉన్నతాధికారులు ఈ అక్రమ మద్యం వ్యవహారంపై దృష్టి సారించాల్సిన అవసరం వుంది.

ఎంబిబిఎస్ విద్యార్థులకు...

# రాష్ట్ర స్థాయి ఫిజియాలజి హయగ్రీవ క్విజ్

తిరుపతిటౌన్, జులై 28 ప్రభాతవార్త : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ యూనివర్సిటీ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఫిజియాలజీ విభాగం వారిచే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎంబిబిఎస్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ఫిజియాలజి హయగ్రీవ 2023 క్విజ్ పోటీలను 28వ తేది శుక్రవారం ఉదయం 9 గంటలకు శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ణ బిట్లా, ఎస్‌పిఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ శరన్ బి సింగ్, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ ముక్తేశ్వరయ్య, డాక్టర్ నాగరాజు, డాక్టర్ ఉమామహేశ్వర రావు క్విజ్ పోటీలను జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. డాక్టర్ శరన్ బి సింగ్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్స రాలుగా స్విమ్స్ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజియాలజి ఆధ్వర్యంలో హయగ్రీవ క్విజ్ కాంపిటీషన్‌ను నిర్వహిస్తున్నారని దీని యొక్క ప్రధాన ధ్యేయం రాష్ట్రంలోని వైద్య విద్యార్థులలో వైద్య శాస్త్రంపై మక్కువను, వారిలోని ప్రతిభను వెలికి తీయడమే ప్రధాన ధ్యేయంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా వైద్య విద్యలో తమ పరిజ్ఞానాన్ని మరింత మెరుగుపరచుకుని రోగులకు ఉన్నతమైన, నాణ్యతమైన వైద్య సేవలను అందించాలని సూచించారు. ఈ క్విజ్ కాంపిటేషన్‌లో పాల్గొన్న కాలేజీలు తిరుపతి స్విమ్స్ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల, ఎస్వి మెడికల్ కళాశాల, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, గుంటూరు మెడికల్ కాలేజీ, నారాయణ మెడికల్ కాలేజీ, పిఈఎస్ మెడికల్ కాలేజీ కుప్పం మొత్తం వివిధ కళాశాలల నుంచి ఎంబిబిఎస్ విద్యనభ్యసిస్తున్న 42, మంది విద్యార్థులు, 14టీంలుగా ఏర్పడి, ఈ క్విజ్ పోటీలో పాల్గొన్నారు. డా.శరణ్ బి సింగ్, ఫిజియాలజి విభాగం అధిపతి, ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ చైర్మన్‌గా వ్యవహరించారు. రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలలో మొదటి స్థానంను కుప్పం పిఈఎస్ మెడికల్ కళాశాలకు చెందిన విద్యార్థులు ధార్మిక శ్రేష్ఠ మహేంద్రరెడ్డి, సాయి జాహ్నవి, రెండవ స్థానంను స్విమ్స్ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలకు చెందిన విద్యార్థులు భావన పండెయ్, ఫాగున్ బెల్, హారిక, తృతీయ బహుమతిని స్విమ్స్ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలకు చెందిన విద్యార్థులు అనూష, తనీషా నేత్ర, రీట్ ఆరోరా గెలుపొందారు. ఈ కార్యక్రమంలో పద్మావతి ఫిజియాలజీ వైద్యులు, అధ్యాపకులు, వివిధ వైద్య కళాశాలలకు చెందిన ఫిజియాలజీ వైద్యులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి : ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి



తిరుపతి కలెక్టరేట్, జులై 28 ప్రభాతవార్త : రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వినియోగ దారులు అప్రమత్తంగా ఉండాలని ఏపీఎస్పీ డీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు శుక్రవారం పేర్కొఆన్నారు. భారీ వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాలో ఎదురయ్యే అంతరాయాలను పర్యవేక్షిం చడానికి సర్కిల్ కేంద్రాల్లోని సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెక్నికల్ నియంత్రణలో ఈ పర్యవేక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ఉన్న ఉన్న టోల్ ఫ్రీ నెంబరు 1912కు అదనంగా ఈ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. భారీ వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయాలకు సంబంధించిన అన్ని పనులు పూర్తయ్యే వరకు ఈ పర్యవేక్షణా కేంద్రాలు పని చేస్తాయని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, స్తంభాలు, నియంత్రికలు దెబ్బతినడంతో పాటు ఇతర విద్యుత్ సరఫరా సంబంధిత సమస్యలను పరిష్కరించుకు నేందుకు ఆయా సర్కిల్ పరిధిలో నెల్లూరు 9440817468, తిరుపతి 9440817412, కడప 9440817440, అనంతపురం 9491067446, కర్నూలు 7382614308 నెంబర్లకు వినియోగదారులకు సూచించారు.

రైతు ఆత్మహత్యల్లో...

# ఏపి దేశంలో మూడో స్థానం

**-జగన్ పాలనలో అన్నదాతల ఆక్రందన**

**-టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహయాదవ్**




సమావేశంలో మాట్లాడుతున్న నరసింహయాదవ్

తిరుపతి ప్రెస్‌క్లబ్, జూలై 28 ప్రభాతవార్త: రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మూడవ స్థానంలో,కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండవ స్థానంలో ఉందని ఎన్సీ ఆర్బీ రిపోర్ట్ స్పష్టం చేసిందని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు జి.నరసింహయాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ జగన్ నాలుగేళ్ల పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షభంలో కూరుకుపోయారని వాపోయారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర,రైతు భరోసా,పంట నష్టపరిహారం,సున్నా వడ్డీ రుణాలు కల్పించడంలో,ధాన్యం కొనుగోళ్లు,రైతులకు యంత్ర పరికరాల పంపిణీలో వైసిపి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని మండిపడ్డారు. రైతు భరోసాను రైతు దగాగా చేశారు.మోటార్లకు మీటర్లు పెట్టి రైతుల మెడకు ఉరితాళ్లు బిగించారని దుయ్యబట్టారు.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి,4 వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటు చేస్తామని ఎన్నికలకు ముందు రైతులను ఏమార్చి వారి ఓట్లు పొంది అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీని గాలికొదిలేసి రైతులను నట్టేట ముంచాడని సిఎం జగన్‌పై ధ్వజమెత్తారు.రైతు భరోసా కేంద్రాల పేరుతో ఆర్భాటమే తప్ప రైతులకు ఒరిగిందేమీ లేదని అన్నారు.వ్యవసాయ రంగంలో ఒడిదుడుకులు,ప్రకృతి విపత్తుల సమయంలో ఏనాడైనా జగన్ అండగా నిలిచారా అని ప్రశ్నించారు.తమ టిడిపి ప్రభుత్వంలో రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ ద్వారా ఒక్కో రైతుకు 1లక్ష 15 వేల రూ॥లు లబ్ది పొందగా,నేడు ఆ రైతులను జగన్ దగా చేసి కేవలం 37 వేల 500 మాత్రమే ఇచ్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు.3 లక్షల వరకు రైతులకు పావలా వడ్డీతో రుణాలు తమ ప్రభుత్వమిస్తే,దానిని సైతం జగన్ రద్దు చేశారని ధీత్కరించారు.పాడి రైతులకు లీటరుకు 4 రూ॥లు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి,నాలుగేళ్లలో 1250 కోట్ల రూ॥లు ఇవ్వకుండా ఎగనామం పెట్టారని,ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ 1.50 రూ॥లకు ఇస్తామని చెప్పి వారి వద్ద 5.85 రూ॥లు వసూలు చేస్తున్నారంటూ విరుచుకుపడ్డారు.రైతులను అన్ని రకాలుగా మోసం చేసిన జగన్‌కు ఆ రైతుల ఆక్రందనలే శాపాలై వైసిపి ప్రభుత్వ పతనానికి నాంది కాబోతోందని హెచ్చరించారు.ఈ సమావేశంలో నేతలు దంపూరు భాస్కర్ యాదవ్, రుద్రకోటి సదాశివం, మనోహరాచారి, ఆనంద్‌యాదవ్, రాజయ్య, మునిరామయ్య, రాజగోపాల్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గారూ...

# ఎస్ఎస్ కెనాల్ పాదయాత్ర ఏమైంది : సుధీర్‌రెడ్డి



శ్రీకాళహస్తిరూరల్,జూలై 28 ప్రభాతవార్త :శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళ హస్తి, ఏర్పేడు మండలాలను సస్యశ్యామలం చేయటానికి రూపొందించిన ఎస్ ఎస్ కెనాల్ ఎందుకు పూర్తి చేయలేదని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి పాదయాత్ర చేసారు. మరి అధికారం లోకి వచ్చి నాలు గున్నర సంవత్సరం దాటుతున్నా ఎందుకు పట్టించుకోలేదని తెలుగుదేశం ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం ఆయన 'ఇంటింటికి మీ బొజ్జల' కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యుడే కాకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా కకూడా ఎస్ ఎస్ కెనాల్ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారని అధికారంలోకి వచ్చిన తరువాత నీటి ప్రాజెక్టులను గాలికి వదలి పెట్టారు. నాలుగు సంవత్సరాల నుంచి అనిల్ యాదవ్ మంత్రిగా ప్రగల్బాలు పలికారు. కానీ ఎస్ఎస్ కెనాల్‌ను పూర్తి చేయకపోగా కల్లబొల్లి మాటలతో పరిపాలన సాగిస్తూ ఎస్ ఎస్ కెనాల్‌ను బాగు చేయక పోగా కాలువకు అడ్డంగా రోడ్డు నిర్మించి అవతల వైసిపి నాయకులు తమ రియల్ ఎస్టేట్ వ్యాపారాలు సాగిస్తున్నారని సుధీర్‌రెడ్డి ధ్వజమెత్తారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అధికార పార్టీ మాటల అభివృద్ధి తప్ప సమాజానికి పల్లెల ప్రగతికి సంబంధించి ఒక్క మంచిపని చేయలేదని సుధీర్‌రెడ్డి ధ్వజమెత్తారు. కేంద్రంతో సఖ్యతగా ఉన్న వైకాపా మన్నవరంలోని వేలకోట్ల ప్రాజెక్టునుమూతపడితే ప్రశ్నించే పరిస్థితి లేదన్నారు. జిల్లా అధ్యక్షుడు నరసింహాయాదవ్ మాట్లాడుతూ శ్రీకాళ హస్తి తిరుపతి దాహార్తిని తీర్చుటకు ఎస్ ఎస్ కెనాల్,బాలాజి రిజర్వాయర్, మల్లిమడుగు ఏర్పాటు చేసారన్నారు.కానీ వాటిని పూర్తి చేయుటక ప్రస్తుత ప్రభుత్వం చొరవ చూపలేదని నిధులు కేటాయించలేదని ధ్వజమెత్తారు.రైతు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి సామాజిక అభివృద్ధికి పాటు పడింది ఒక్క తెలుగుదేశమే అన్నారు.ఈ పర్యటనలో వారితో పాటు చెంచయ్య నాయుడు, ధనంజయులు నాయుడు,పొన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ సూచనలతోనే ఓటరు జాబితా తయారు

**ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా**

తిరుపతి కలెక్టరేట్, జులై 28 ప్రభాతవార్త : ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలు పరిగణలోకి తీసుకుని ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ 2024 మేరకు ఓటర్ల జాబితా తయారు కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. శువ్రారం అమరావతి నుండి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ 2024 ప్రతి ఇంటికి వెళ్లి బిఎల్ఓలు సర్వే చేస్తున్న నేపథ్యంలో ఎన్నికల ప్రధాన అధికారి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్ఓలతో సమీక్ష నిర్వహించగా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి, అడిషనల్ ఎస్పి వెంకటరావు, ఈఆర్ఓలు పాల్గొన్నారు. సిఇఓ మాట్లాడుతూ జనాభా ఆధారంగా ఓటర్ల జాబితాలో ఫోటోలు క్లియర్‌గా ఉండాలని అన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన విధంగా బిఎల్ఓల, ఎన్నికల విధులు అధికారులు, సిబ్బంది నియామకం జరగాలని అన్నారు. జేసిలు ఆర్ఓగా నియామకం ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి బిఎల్ఓల ఇంటింటి పర్యటనలో అందిన క్రైములు వివరాలు తెలియజేయాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన ఆదేశాలు ఎప్పటికప్పుడు అనుసరించి ఎస్ఎస్ఆర్ 2024 జాబితా సిద్ధం చేయనున్నామని వివరించారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్‌లో డిఆర్ఓ కోదండరామిరెడ్డి, ఈఆర్ఓలు కనకనరసారెడ్డి, శ్రీనివాసులు, చంద్రముని, రామారావు, నగరపాలక డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, ఏఈఆర్ఓ వెంకటరమణ, ఎలక్షన్ తహశీల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష రూపాయల విలువ చేసే కర్ణాటక మద్యం సీజ్

– సెబ్ అసిస్టెంట్ సూపరింటిండెంట్ ఆయేషా బేగం

**కుప్పంరూరల్, జూలై 28 ప్రభాతవార్త :**



లక్ష రూపాయల విలువ చేసే కర్ణాటక మద్యాన్ని సీజ్ చేసి ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు చిత్తూరు సెబ్ అసిస్టెంట్ సూపరింటిండెంట్ ఆయేషా బేగం తెలిపారు. కుప్పం మండలం ఉప్పుకుంట గ్రామంలో 2588 కర్ణాటక మద్యం ప్యాకెట్లను చిన్నతంబి అనే వ్యక్తి నిల్వ ఉంచినట్లు సమాచారం వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో సెబ్ సిఐ కిషోర్‌కుమార్, ఎస్సై రామూర్తిలు దాడులు నిర్వహించి కర్ణాటక మద్యంను స్వాధీనం చేసుకుని నిందితుడ్ని అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సెబ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారంకే జగనన్న సురక్ష : మున్సిపల్ ఛైర్మన్

**కుప్పం, జూలై 28 ప్రభాతవార్త :**



ప్రజా సమస్యల పరిష్కారంకే జగనన్న సురక్ష కార్యక్రమంను ప్రభుత్వం చేపట్టిందని మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ పేర్కొన్నారు. శుక్రవారం 14,15వార్డుల్లో కౌన్సిలర్లు తిలగవతి, వైస్ ఛైర్మన్ మునస్వామి అధ్వర్యంలో జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధికి క ృషి చేస్తున్న సిఎం జగనన్నను ప్రజలు ఆదరించాలని ఛైర్మన్ కోరారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ మునస్వామి మాట్లాడుతూ తాను తెదేపాలో ఉండగా కొత్తపేట అభివృద్ధికి అంచనాలు రూపొందించి అప్పటి మంత్రి లోకేష్‌కు అందిస్తే వాటిని మంజూరు చేయలేదన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్సీ భరత్, ఛైర్మన్ డా॥ సుధీర్‌తో చర్చించి సుమారు 15 కోట్లతో కొత్తపేటలో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కొత్తపేట రూపురేఖలు మార్చామన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్లు కుమార్, కృష్ణ,కౌన్సిలర్ రంగయ్య, స్థానిక నేతలు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దాతృత్వం అందరికి ఆదర్శం

**రేణిగుంట, జూలై 28 ప్రభాతవార్త:**



రేణిగుంట మండలం సూరప్పకశం పంచాయతీ అల్లికేసం గ్రామానికి చెందిన కౌసల్య అనే విద్యార్థినికి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి నర్సింగ్ చదువు కోసం 15వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అలికేసం గ్రామంలో పర్యటిస్తుండగా ఆర్థిక స్థితిగతులు సరిగా లేక తమ కుమార్తెని చదివించుకోలేకపోతున్నామని కౌసల్య తల్లిదండ్రులు ఎమ్మెల్యేకి విన్నవించారు. తక్షణం స్పందించిన ఎమ్మెల్యే నర్సింగ్ కళాశాలలో చేరడానికి ఫీజులకు గాను 15 వేలు తక్షణ ఆర్థిక సహాయం అందించారు. అమ్మాయిపై చదువుల కోసం ఎలాంటిసహాయం చేయడానికి అయినా తాను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జడ్పీటీసీ సంధ్యారాణి, వైస్ ఎంపీపీ సుజాత, రేణిగుంట మండల సచివాలయ కన్వీనర్ల అధ్యక్షుడు గాజుల మండ్యం సర్పంచ్ డా. గంగారి రమేష్, సూరప్పకశం సర్పంచ్ సుధ, వైసీపీ సీనియర్ నేతలు దయాకర్‌రెడ్డి, యోగీశ్వర్‌రెడ్డి, అత్తూరు మాజీ సర్పంచ్ హరి యాదవ్, రేణిగుంట పట్టణ వైసీపీ అధ్యక్షుడు ప్రభాకర్, రేణిగుంట సర్పంచ్ నాగేషం, తూకివాకం సర్పంచ్ మునిశేఖర్‌రెడ్డి, విప్పమానుపట్టెడ సర్పంచ్ లక్ష్మిపతిరెడ్డి, ఎంపీటీసీ శశికిరణ్, ఎస్సీ నాయకురాలు అరుణదేవి, నల్లపాళెం శీను, కుర్ర కాలువ వేణు, ఏర్పేడు మాజీ ఎంపీటీసీ మస్తాన్, పాపానాయుడుపేట వైసీపీ నేత గోపిరాయల్, స్థానిక వైసీపీ నేతలు శివారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, వెంకటముని, శివశంకర్, చంద్రరెడ్డి,మధురెడ్డి, సురేష్, ఏతేంద్ర కుమార్,మణయ్య, బాలచంద్ర, పలువురు ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## పిఇఎస్ ఆస్పత్రి సూపరింటిండెంట్‌గా డా॥ సుబ్రమణ్య

**కుప్పం, జూలై 28 ప్రభాతవార్త :**



కుప్పం పిఇఎస్ వైద్య కళాశాల ఆస్పత్రి నూతన మెడికల్ సూపరింటిండెంట్‌గా బెంగళూరుకు చెందిన డా॥ సుబ్రమణ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారని ఆస్పత్రి యాజమాన్యం పేర్కొంది. నూతన మెడికల్ సూపరింటిండెంట్ డా॥ సుబ్రమణ్య ఆస్పత్రిలో రోజూ ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ సేవలను రోగులకు అందిస్తారన్నారు.

## రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

**కుప్పం, జూలై 28 ప్రభతావార్త :**

సాయిమాతా సేవా ట్రస్ట్, బెంగళూరు శారద కంటి ఆస్పత్రిచే ఆదివారం స్థానిక బాలుర హైస్కూల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుందని నిర్వాహకులు జగదీష్‌బాబు తెలిపారు. కంటి జబ్బులతో బాధపడేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు 9391833999నెంబరును సంప్రదించాలని కోరారు.

## మొక్కల సంరక్షణతోనే మానవ మనుగడ : ఛైర్మన్

**కుప్పం, జూలై 28 ప్రభాతవార్త :**



మొక్కల సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని మున్సిపల్ ఛైర్మన్ డా॥సుధీర్ పేర్కొన్నారు. శనివారం వనం–మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంను ఛైర్మన్ బాలుర హైస్కూల్‌లో ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డుల్లోను కౌన్సిలర్ల అధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడ్తామన్నారు. ప్రతి మహిళ ఒక మొక్కను నాటి పెంచాలని కోరారు. మొక్కలు పెంచడంతో చక్కటి పర్యావరణం నుంచి ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. యథేచ్ఛగా వృక్ష సంపద అంతరించడంతోనే నేడు గ్లోబల్ వార్మింగ్ సమస్య ఏర్పడి వాతావరణంలో విభిన్న మార్పులు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రంగయ్య, నాగరాజు, రాజ్‌కుమార్, సోమశేఖర్, విజయ్‌కుమార్, మునిరాజు, ఆంజనేయగుడి ఛైర్మన్ కుమరేష్, మెప్మా సిఇఒ, సిసిలు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

– ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్

**శాంతిపురం, జూలై 28 ప్రభాతవార్త :**



పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని చితూ _రు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ పేర్కొన్నారు. శుక్రవారం కోనేరుకుప్పం పంచాయతీ కోలాల తిమ్మనపల్లి, రామ్‌నగర్ కాలనీలో ఆయన గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇంటింటా తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల్లో లబ్ది కలిగిస్తామన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఓ పథకంలో లబ్ది కలుగుతోందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి వసుంధర కోదండరెడ్డి, కన్వీనర్ దండపాణి, సర్పంచులు రామకృష్ణారెడ్డి, ఎవి జయరాం, నేతలు విజయ్‌కుమార్, సుబ్రమణ్యం, రవి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## 2లక్షల విలువ చేసే కర్ణాటక మద్యం పట్టివేత

**శాంతిపురం, జూలై 28 ప్రభాతవార్త**



కర్ణాటకనుంచి అక్రమంగా తరలిస్తున్న రెండు లక్షల విలువ చేసే కర్ణాటక మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై మునస్వామి తెలిపారు. పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి, సిఐ శ్రీధర్ ఆదేశాలతో శుక్రవారం 64 పెద్దూరు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా తమిళనాడు రాష్ట్రం శివరాజపేట్టైకు చెందిన వేలుమణి రాజా (25), హుసేన్ (25)లు బొలిరో వాహనంలో 3360కర్ణాటక మద్యం ప్యాకెట్లు తరలిస్తూ పట్టుబడ్డారన్నారు. వీరిని అదుపులో తీసుకుని మద్యంను సీజ్ చేసినట్లు తెలిపారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

**కాణిపాకం, జూలై 28 ప్రభాతవార్త:**



పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని కాణిపాకం గ్రామ సచివాలయ పరిధిలోని కాణిపాకం, అగరంపల్లె గ్రామాలలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే బాబు గడప గడపకు– మన ప్రభుత్వం కార్యక్రమంను నిర వ్రహించారు. ఈసందర భంగా ఎమ్మెల్యే ఆయా గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే పేద ప్రజల సంక్షేమం కోసం నవరత్నాలు కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఈపథకాలు అర్హులైన పేదలందరికి అందుతున్నాయా? లేదా? అని పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను అక్కడి ఒక్కడే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ చింతం మోహన్, ఎంపీడీఓ నాగరాజు,తహశీల్దార్ సుశీల, మండల వైకాపా కన్వీనర్ బుజ్జిరెడ్డి, కాణిపాకం ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ శాంతి సాగర్‌రెడ్డి, ఎంపీటీసీ లీలజ సుధీర్, కార్యదర్శి సత్యంరెడ్డి, మండల స్థాయి నాయకులు,చిన్నారెడ్డి, సురేష్ రెడ్డి, సుధీర్, ధనంచంద్రారెడ్డి, గోపీనాధన్, రవిచంద్రారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్యామిలీ పిజీషియన్ కాన్సెప్ట్ సేవలు

**తవణంపల్లె, జూలై 28 ప్రభాతవార్త:**



మండలంలోని గోవిందరెడ్డిపల్లె గ్రామ సచివాలయ పరిధిలోని కట్టకిందపల్లె గ్రామంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్యామిలీ పిజీషియన్ కాన్సెప్ట్ సేవల కార్యక్రమంను నిర్వహించారు. సోమవారం మండలంలోని గోవిందరెడ్డిపల్లె గ్రామంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్యామిలీ పిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంలో భాగంగా 104 వాహనం ద్వారా రోగులకు వైద్యసేవలందించారు. ఈసందర్భంగా బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు సంభదించి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్‌లు సుబ్రమణ్యంరెడ్డి, నేత్రి, ఆశా కార్యకర్తలు వనజ,జమున, భారతి తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని సేవలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర ఐఏఎస్ అధికారులు

**కాణిపాకం, జూలై 28 ప్రభాతవార్త:**



ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సీనియర్ ఐఏఎస్ అధికారులు అన్బాళగన్, అలారంమె యిల్మంగయ్ దంపతులు శుక్రవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఈఓ వెంకటేశు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారి వెంట ఆలయ ఏఈఓలు ఎస్వీ,కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, ఐరాల తహసీల్దార్ సుశీల, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## జాతర ప్రజల పండుగ రాజకీయం చేయరాదు

– ఎస్‌వీబీసీ చైర్మన్ సాయికృష్ణ యాచేంద్ర

**వెంకటగిరి, జూలై 28 ప్రభాతవార్త:**



వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మ జాతర ప్రజల పండుగని శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ చైర్మన్ డాక్టర్ వి.బి.సాయికృష్ణ యాచేంద్ర తెలిపారు. వెంకటగిరిలోని సాయికృష్ణ నివాస గృహానికి వెళ్లి వైసీపీ జిల్లా అధ్యక్షులు రామ్‌కుమార్‌రెడ్డి పోలేరమ్మ ఆలయం అభివృద్ధిపై చర్చించారు. పోలేరమ్మ జాతరను రాజకీయం చేయరాదని తెలిపారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి రామ్‌కుమార్‌రెడ్డి చొరవతో రాష్ట్ర పండుగగా గుర్తించడం ఆనందదాయకమన్నారు. రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పండుగగా సీఎం ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఆయన వెంట పోలేరమ్మ ఆలయం ట్రస్ట్ మాజీ చైర్మన్ పులి ప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కడప బ్రహ్మయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ రామయ్య, ఆవుల వెంకటేశ్వర్లు యాదవ్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**వెంకటగిరి, జూలై 28 ప్రభాతవార్త:**



గ్రామశక్తి పోలేరమ్మ జాతరను వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కృషితో రాష్ట్ర పండుగగా సీఎం చేసినందుకు మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో సంబరాలు నిర్వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ నక్క భానుప్రియ తెలిపారు. చైర్‌పర్సన్ అధ్యక్షతన వెంకటగిరి పురపాలక సంఘ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం జరిగింది. ముందుగా పోలేరమ్మ గుడి వద్ద అభిషేకాలు, ప్రత్యేక పూజలు అందరం కలిసి నిర్వహించాలని చెప్పారు. పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించడం ఆనందించదగ్గ విషయమన్నారు. అజెండాలోని అన్ని అంశాలను కౌన్సిలర్లు ఆమోదించారు. శ్రీకృష్ణదేవరాయులు బాబు జగ్జీవన్‌రావు విగ్రహాలను పెట్టేందుకు స్థలం ఎక్కడ ఉందని ఐదవ వార్డు కౌన్సిలర్ శేఖర్ కమిషనర్‌ను అడిగారు సుప్రీంకోర్టు సూచన మేరకు ప్రధాన రహదారులు ప్రజలకు ఇబ్బంది లేని చోట స్థలాన్ని సేకరించి ఏర్పాటు చేసుకోవచ్చు అని కమిషనర్ వెంకటరామయ్య తెలిపారు. పలు సమస్యలను అధికారుల దృష్టికి కౌన్సిలర్లు తీసుకొచ్చారు. సమావేశంలో వైస్‌చైర్మన్ ఉమామహేశ్వరి, బాలయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మహిళా అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం

– మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

**వెంకటగిరి, జూలై 28, ప్రభాతవార్త:**



మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చింది తెలుగుదేశం ప్రభుత్వమేనని మాజీ ఎమ్మెల్యేకు కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పోలేరమ్మ ఆలయం వద్ద పూజలు నిర్వహించి మహాశక్తి ప్రచార కార్యక్రమాన్ని ఆయన జజెండా ఊపి ప్రారంభించారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఎన్టీఆర్ కల్పించారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో అవినీతి తప్ప అభివృద్ధి లేదన్నారు. మహిళలకు తగు రక్షణ లేకుండా పోయిందన్నారు. తనకు పరిశుభ్రతలో సంక్షేమ పథకాలు ఇచ్చినట్లు వైసీపీ ఇన్‌చార్జ్ రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారని, ఇది అవాస్తవమని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కె.వి.కె.ప్రసాద్‌నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కె.వి.కె.ప్రసాద్‌నాయుడు, నాయకులు చంద్రమౌళిరెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే

**నాయుడుపేట, జూలై 28 ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా నిలుస్తున్నాయని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేట మండలం అన్నమేడు సచివాలయ పరిధిలోని వేముగుంటపాలెం, కాలవగట్టు గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి, ఎఎంసి ఛైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, రూరల్ జేఏసీ కన్వీనర్ ఒట్టూరు కిషోర్‌యాదవ్, కామిరెడ్డి రాజారెడ్డి, పాపారెడ్డి చంద్రారెడ్డి, పేర్నాటి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో విజయపథం ఐక్య యాత్ర

**నాయుడుపేట, జూలై 28 ప్రభాతవార్త :**




నాయుడుపేట పట్టణంలో రిటైర్డ్ ఐఎఎస్ ఆఫీసర్ విజయ్‌కుమార్ విజయపథం ఐక్యత యాత్ర నిర్వహించారు. తడ నుంచి తుని వరకు చేపడుతున్న విజయపథం ఐక్యత యాత్ర 6వ రోజులో భాగంగా శుక్రవారం నాయుడుపేటకు చేరు కున్నారు. నాయుడుపేట పాతబస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పురవీధుల మీదుగా పాద యాత్ర చేపట్టారు. పేదలంతా ఏకమై ఒక జట్టుగా ఏర్పడితేనే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు.

## మణిపూర్ ఘటనపై కోటలో శాంతియుత ర్యాలీ

**కోట, జూలై 28 ప్రభాతవార్త :**




మణిపూర్‌లో మహిళలపై జరిగిన అమానుష చర్యలను నిరసిస్తూ శుక్రవారం కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లోని క్రైస్తవ సమైక్య ఆధ్వర్యంలో శాంతి యుత ర్యాలీ నిర్వహించారు. కోట క్రాస్‌రోడ్డు నుంచి ప్లకార్డులతో ప్రదర్శన చేస్తూ గాంధీబొమ్మ సెంటర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ నాయకులు దినకర్‌బాబు మాట్లాడుతూ మణిపూర్‌పై ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడకుండా ఉండటం ద్వారా ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే

**కోట, జూలై 28 ప్రభాతవార్త :**




రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కులమతాలు, రాజకీ యాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్లు గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావు చెప్పారు. శుక్రవారం కోటలోని జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి లంచాలకు తావు లేకుండా ప్రతి ప్రభుత్వ పథకం అర్హులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పద్మావతి, ఎంపిడిఓ భవాని, రాష్ట్ర వైసీపీ జాయింట్ సెక్రటరీ నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, తిరుపతి వైసీపీ పార్లమెంటరీ నియోజకవర్గం మైనార్టీ సెల్ నాయకులు మొబిన్‌బాషా, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ నరమాల వెంకటరమణయ్య, యరటపల్లి మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ వెంకటరమణమ్మ, కార్యదర్శి శ్రీనివాసులు, ఇఓపిఆర్‌డి కిరణ్‌కుమార్, వార్డుసభ్యులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పిండుకూరు

**ఓజిలి, జూలై 28 ప్రభాతవార్త :**



ఓజిలి మండలంలోని కురుగొండ గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యతో కలిసి వైసిపి సీనియర్ నాయకులు పిండుకూర్ మధురెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సిఎం జగన్మో హన్‌రెడ్డి, సూళ్ళూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గెలుపొందడం ఖాయమని రాష్ట్రాన్ని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## అయ్యా.. వినోద్‌రెడ్డి మా సమస్యలు పరిష్కరించండి

**కోట, జూలై 28 ప్రభాతవార్త :**

కోటలోని కోటమ్మ గిరిజన కాలనీ వద్ద గిరిజనులు అనేక సమస్యలపై ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం గిరిజన కాలనీలో పర్యటించిన వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డికి అక్కడి గిరిజన కాలనీ వాసులు తమ ఇబ్బందులను చెప్పుకున్నారు. రాత్రి సమయంలో విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. దీంతో ఆయన స్పందిస్తూ అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## మరోసారి జగనన్న ముఖ్యమంత్రి కావాలి : ఎమ్మెల్యే

**వాకాడు, జూలై 28, ప్రభాతవార్త :**

పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చెందాలంటే మరోసారి జగనన్న ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు అన్నారు. శుక్రవారం వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం గ్రామంలోని చివర రోజైనా జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు భారతదేశ చరిత్రలోనే ఇన్నీ ఏ ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టలేదన్నారు. బాలిరెడ్డి పాలెం గ్రామంలోనే రెండు నుండి మూడు కోట్ల రూపాయిలు వరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. పాఠశాల అదనపు గదులు, 60 లక్షలకు సిమెంటు రోడ్లు వేసామన్నారు. ఈ కార్యక్రమంలో వ, ్యవసాయ సలహా మండల అధ్యక్షులు అజిత్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి రౌతు రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వాటంగారి వెంకట రమణయ్య, ఎంపిడిఓ గోపినాథ్, తహశీల్దార్ నరసింహారావు, ఎస్ఐ రఘునాథ్, ఏపిఎం వెంకట్రావు, ఈవోపిఆర్టి ఉమామహేశ్వర రావు, సర్పంచ్ ఇనమాల రమణమ్మ, సర్పంచ్ నాగరాజు, సుధాకర్ నాయుడు, కోటిరెడ్డి, కిరణ్ కుమార్, రవీంద్ర, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాలిరెడ్డిపాలెం గ్రామస్తులు సుమారు 1100 మందికి సర్టిఫికెట్లు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేసారు.

## పేద బ్రాహ్మణ మహిళకు ఆర్థిక చేయూత

**వాకాడు, జూలై 28 ప్రభాతవార్త :**

వాకాడు మండల బాలిరెడ్డి పాలెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం, శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నాయుడు వెంకటరమణారెడ్డి దాతృత్వంతో పల్నాడు జిల్లా ఉప్పలపాడు గ్రామంలోని వేదాంతం సువర్ణ లక్ష్మికి పది వేల రూపాయిలకు ఫలసరుకులు, కూరగాయలు, నిత్యావసరములు, 20 వేల రూపాయిల రొఖ్ఖం మొత్తం 30 వేల రూపాయిలు సంస్థ ప్రతినిధి అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతబాబు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా దీవి అనంతబాబు మాట్లాడుతూ సువర్ణ లక్ష్మి ఆరోగ్యం కోలుకొని, ఆర్థికంగా నిలదొక్కుకునేంత వరకు సంస్థ వ్యవస్థాపకులు రామిరెడ్డి మధు కిరణ్‌రెడ్డి సౌజన్యంతో సంవత్సర కాలం పాటు ఆర్థిక చేయూతను దాతల ద్వారా అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైఖానస ప్రముఖులు పరాశరం రామాచార్యులు, దీవి పవన్ కుమార్, స్థానిక గ్రామీణ వైద్యులు నారాయణ కోదండ సత్య శ్రీనివాసచార్యులు, వెంకట రంగ రాజ్యలక్ష్మి, నారాయణం వరలక్ష్మి, లక్ష్మీనారాయణ, పరిమళ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు మందులకు దూరంగా ఉండాలి

**వడమాలపేట, జూలై 28 ప్రభాతవార్త:**

విద్యార్థులు మత్తు మందులకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదివి మంచి భవిష్యత్‌కు పునాది వేసుకోవాలని వడమాలపేట ఎస్ఐ రామాంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం వడమాలపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు మందులకు బానిస ఆగుట అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుల చంద్రమ్మ, ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ సుబ్రహ్మణ్యంరెడ్డి, అధ్యాపకులు శ్రీధర్, ప్రకాష్,మంజుల తదితరులు విద్యార్థులు ఎలా ఉండాలో వివరించారు.

## జగనన్న సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష : పవిత్రారెడ్డి

తొట్టంబేడు, జూలై 28 ప్రభాతవార్త :



సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూదనరెడ్డి సతీమణి బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇలగనూరు సచివాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పవిత్రారెడ్డికి మండల కన్వీనర్, పార్టీ సీనియర్ నాయకుడు ఉన్నం వాసుదేవనాయుడు, వైకాపా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో పవిత్రారెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతిపేదవారు ఎలాంటి సమస్య ఉన్నా అధికారుల చుట్టు తిరగకుండా ఎలాంటి ఖర్చులేకుండా ఉచితంగా ఇవ్వాలని సిఎం ఆశించారని ఇది ఎంతో గొప్ప కార్యక్రమం అన్నారు. వైకాపా సీనియర్ నాయకులు ఉన్నం వాసుదేవనాయుడు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ఎలాంటి సమస్య ఉన్నా ఎంఎల్‌ఏ దృష్టికి తీసుకెళ్తే వెంటనే పరిష్కరిస్తారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుబ్రమణ్యంనాయుడు, రమణయ్యనాయుడు, చంద్రయ్యనాయుడు, రామానాయుడు, మణి, భాస్కర్‌రెడ్డి, ముకుంద, వెంకటసుబ్బయ్య, బత్తెయ్య, సుబ్రమణ్యంయాదవ్, బాబు, సుమతి, రఘురాం, సరస్వతి, వెంకట్రాం, పెంచలయ్య, తిరుపాల్, భక్తవత్సలం, మండల తహశీల్దార్ సుధీర్‌రెడ్డి, ఎంపిడిఓ సురేష్‌బాబు, ఇఓపిఆర్‌డి తరుణాక్షర్‌రెడ్డి, వీఆర్ఓ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మొహర్రం నెలలో రెండు ఉపవాసదీక్షలు పాటించాలి! : హాఫీజే

శ్రీకాళహస్తి,జూలై 28 ప్రభాతవార్త :



ముస్లింలు రంజాన్ నెలలో తప్పని సరిగా 30 ఉపవాసదీక్షలు పాటించాలని దివ్యఖుర్ ఆన్‌లో పేర్కొనబడిందని అలాగే మొహర్రం నెలలో నఫీల్ ఉపవాసదీక్షలు రెండు పాటించాలని ప్రవక్త సూచించారన్నారు.శుక్రవారం జామియా మస్జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన ముస్లింలు ఆచరించాల్సినవి ఆచరించకూడని అంశాలను వివరిస్తూ దైవేచ్ఛవంతుల్ని చేశారు. ఇస్లాం మతంలో 9వ నెల రంజాన్ కాగా మొదటి మాసం మొహర్రం అన్నారు. ఇది పవిత్రమైనదని వివరించారు. మొహర్రం మాసంలో ముస్లింలు కొన్ని కార్యక్రమాలను నిర్వహించరాదని సంప్రదాయం ఉందని అయితే అది తప్పు అన్నారు.ముఖ్యంగా వివాహాది శుభకార్యాలు చేయరాదనే దురాచారం ఉందన్నారు. మనం మన మత సంప్రదాయాలకు స్వస్తి చెప్పి పరమత మోజులో కొట్టుమిట్టాడుతున్నామన్నారు. మనం అల్లాహ్ ఆదేశాలను తుంగలో తొక్కి అల్లాహ్ వరాలు కావాలని కోరుకుంటున్నా మన్నారు. ఈ సందర్భంగా మన కట్టుబొట్టు గురించి వివరించారు.

## రోడ్డు పక్కన మొక్కలు తొలగించిన వైకాపా

ఏర్పేడు (శ్రీకాళహస్తిరూరల్),జూలై 28 ప్రభాతవార్త :



శ్రీకాళహస్తి-తిరుపతి మార్గంలోని ఏర్పేడు మండలంలోని మోదుగుల పాళెం పంచాయతీ రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి రాకపోకలకు అంతరాయంగా ఉందని ఫిర్యాదులు అందటంతో శాసనసభ్యులు బియ్యపుమధుసూధనరెడ్డి స్పందించారు. మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డిని ఆదేశించారు.వెంటనే ఆయన జేసిబిలను ఏర్పాటు చేసారు. మండుటెండల్లో కిషోర్‌రెడ్డి వారి సహచరులు మేర్లపూడి రాజేంద్రన్, మధుయాదవ్, రోల కృష్ణయ్య, వెంకటగిరి కృష్ణయ్య, మంచుసురేఖ వైకాపా కార్యకర్తలు కలసి పిచ్చిమొక్కలను తొలగించి రాకపోకలకు సదుపాయం కల్పించారు.

## అంకాళమ్మకు వెండి వడ్డాణం వితరణ

శ్రీకాళహస్తి, జూలై 28 ప్రభాతవార్త



పట్టణంలోని ఆర్టీసి బస్టాండు పివిరోడ్డు నందు వెలసి ఉన్న అంకాళమ్మ అమ్మవారికి ఏర్పేడు మండలం పాగాలి గ్రామానికి చెందిన పట్నంమునెమ్మ, పెంచులనరసింహులురెడ్డి, సరోజ, మల్లీశ్వరి, అంకిరెడ్డి, విజయకుమార్, నాగరాజు, కాశీరెడ్డి, లక్ష్మణరెడ్డిలు అమ్మవారికి 169 గ్రాముల వెండి వడ్డాణంను ఆలయ పూజారికి సమర్పించారు. ఈసందర్భంగా దాతలకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## తిరువన్నామలైకి ప్రత్యేక బస్సులు

శ్రీకాళహస్తి, జూలై 28 ప్రభాతవార్త :

జూలై నెల పౌర్ణమిని పురస్కరించుకుని ఏపిఎస్‌ఆర్టీసి బస్టాండు నుంచి ప్రత్యేకబస్సులు తిరువన్నామలై క్షేత్రానికి నడుపుతున్నట్లు డిపో మేనేజర్ రాజవర్ధన్‌రెడ్డి తెలిపారు.ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ జూలై నెల 31 మరియు ఆగస్టు 1వ తేదీన శ్రీకాళహస్తి డిపో నుంచి ప్రత్యేకబస్సులు నడుపుతున్నామని ఈబస్సులు ఉదయం 6 మరియు 8.30గంటలకు ఎక్స్‌ప్రెస్ బస్సులు ఉన్నాయన్నారు. బస్సుఛార్జీ ఒకరికి రూ.350లు, రాను రూ.350లు, అల్ట్రాడీలక్స్ రూ.425లుగా ఉందన్నారు. బస్టాండులో ఓపిఆర్‌ఎస్‌లో రిజర్వేషన్ సౌకర్యం ఉందన్నారు. భక్తులు ప్రయాణీకులు ఉపయోగించుకోవాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో తిరుపతి వాసి మృతి

శ్రీకాళహస్తి,జూలై 28 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తి తిరుపతి మార్గంలోని ఎపిటూరిజం రెసార్ట్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరుపతి బైరాగి పట్టెడకు చెందిన అంజూ ఈశ్వర్ (25) మృతి చెందినట్లు కేసు దర్యాప్తు చేస్తున్న వన్ టౌన్ పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తిలోని కుందేటి వారి వీధికి చెందిన కమలమ్మ తిరుపతిలోని తమ బంధువుల ఇళ్ళ ఉండగా ఆమెను తిరిగి ఇంటికి చేర్చటానికి ఈశ్వర్,లీలా ప్రసాద్, కమలమ్మలతో బయలు దేరారు. లీలా ప్రసాద్ మోటార్‌సైకిల్‌ను డ్రైవింగ్‌చేయగా కమలమ్మ మధ్యలో కూర్చొంది. అంజూ ఈశ్వర్ వెనుక కూర్చొని ముగ్గురు శ్రీకాళహస్తికి వస్తున్నారు. అయితే ఎపి టూరిజం సమీపంలో వారు పయనిస్తున్న మోటార్ సైకిల్‌ను తిరుపతి నుంచి శ్రీకాళహస్తి వైపు వస్తున్న లారీ ఢీకొంది ఈ ప్రమాదంలో మోటార్‌సైకిల్ వెనుక కూర్చొన్న అంజూ ఈశ్వర్ మృతి చెందగా ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సిఐ అంజూ యాదవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## శాస్త్రోక్తంగా మామిడమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

తొట్టంబేడు, జూలై 28 ప్రభాతవార్త :



మండలంలోని పిల్లమేడు పంచాయతీ మామిడిగుంట గ్రామంలో వెలసిన మామిడమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేకం వేడుకలను శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు మాజీ సర్పంచ్, పారిశ్రామికవేత్త బొల్లినేని జగన్నాధం నాయుడు గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మరియు కుంభాభిషేకం మహోత్సవ వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. రమేష్, నంబూరి రమణయ్యనాయుడు, బీమవరం హరినాయుడు, రాజేంద్ర తదతితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల అక్రమరవాణాపై అవగాహన

.శ్రీకాళహస్తి, జూలై 28 ప్రభాతవార్త :



చిన్నారుల అక్రమరవాణా నిర్మూలనపై పట్టణంలోని ధర్మరాజులు గుడి ఎదురుగా ఉన్న బాలికల సంక్షేమ వసతి గృహంలో ఉన్న పిల్లలకు చట్టాలపై మరియు పిల్లల రవాణా నిర్మూలనపై న్యాయవాదులు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వసతిగృహంలో విద్యార్థినులకు అందిస్తున్న భోజనం, వసతులపై అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశయాలతో పిల్లల్ని వసతిగృహాలు చదివించడం గుర్తు చేసుకుని ప్రతిరోజు జాగ్రత్తగా పాఠశాలకు వెళ్ళాలని చుట్టుపక్కల వారిని గమనిస్తూ ఉండాలని సూచనలిచ్చారు. న్యాయపరమైన సలహాలు, సూచనలు కోసం 15100నంబర్‌కు సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాజేశ్వరరావు,గరికపాటిరమేష్‌బాబు,అరుణ్‌మరియుకోర్టు సిబ్బంది పారాలీగల్ వాంలటీర్లు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఆదిస్వామి అన్నమయ్యకీర్తనలు

తిరుపతిటౌన్, జులై 28ప్రభాతవార్త:



అన్నమాచార్యకళా మందిరంలో శుక్రవారం రాత్రి ఆదిస్వామి ఆలపించిన అన్నమాచార్యకీర్తనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అన్నమయ్యకీర్తనలు ఆదిస్వామి ఆలపించగా కీబోర్డు బాలాజీ, తబల దేవశర్మ సహకారం అందించారు. ఆదిస్వామిని రాయలసీమ రంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కళాకారులు పుష్పమాలతో, దుశ్శాలువతో సన్మానించారు.

## స్మార్ట్ లివింగ్‌లో విద్యార్థులు చెట్లు నాటడం తప్పని సరి

నారాయణవనం, జూలై 28 ప్రభాతవార్త :



పరమేశ్వరమంగళంలోని శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛ భారతదేశం-హరిత భారతదేశం(స్మార్ట్ లివింగ్) కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత చెట్లను నాటించారు. నగరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర భ్ంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె.సుధ మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ మనందరి బాధ్యత, ప్లాస్టిక్‌ను నిషేద్ధించాలన్నారు. శ్రీ చైతన్య స్కూల్ ఎజిఎం డాక్టర్ ఎ శ్రీనివాసులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జోన్ ఎజిఎం సురేష్, డీన్ సంపత్‌కుమార్, సి బ్యాచ ఇ ంచార్జ్ వినోద, సౌమ్య, నాగేష్, అకాడమిక కో ఆర్డినేటర్, పిఇటి మహాదేవ్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండ్లూరు కీర్తికి డాక్టరేట్ ప్రధానం

తిరుపతి (విద్య), జులై 28 ప్రభాతవార్త

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పరిశోధన విద్యార్థిని గుండ్లూరు కీర్తికి విశ్వవిద్యాలయం వారు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. విశ్వవిద్యాలయం విద్యా విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ డా. పి. రేణుక మార్గదర్శకత్వంలో ఎడ్యుకేషనల్ అండ్ వొకేషనల్ అస్పిరేషన్స్ ఆఫ్ సెకండరీ స్కూల్ స్టూడెంట్స్ అనే అంశంపై ఆమెకు డాక్టరేట్ లభించిందని వర్సిటీ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్ తెలిపారు.

## మహిళా యూనివర్సిటీ నుండి రేఖాదేవికి డాక్టరేట్ ప్రధానం

తిరుపతి (విద్య), జులై 28 ప్రభాతవార్త :



సెవెన్ హిల్స్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ఎ. రేఖాదేవి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, పార్మసీ విభాగం నుండి డాక్టరేట్ అందుకున్నారు. ఉపరితల పరివర్తనతో మెదడును చేరగలిగే ఘనలిపిడ్ నానోకణాల మీద ఆమె చేసి ఆవిష్కరణకు ఈ డాక్టరేట్‌ను అందుకున్నారు. మహిళా విశ్వవిద్యాలయం ప్రొ. డా.ఎం. పద్మావతి సారథ్యంలో ఆమె ఈ పరిశోధనలు గావించారు.

ఫోటో రైటప్

## తురకమిట్ట గ్రామంలో తాగునీటికి ఇబ్బందులు

కార్వేటినగరం,జూలై 28 ప్రభాతవార్త:



కార్వేటినగరం మండలం ఆలత్తూరు పంచాయతి పరిధిలోని తురకమిట్ట గ్రామంలో నీటిసమస్యతో అల్లాడుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోలేదని జనసేన మండల ఉపాధ్యక్షులు మాదాసి వెంకటేష్ తెలిపారు. గత నాలుగు రోజులుగా మంచి నీటిబోరు, చేతిపంపు పని చేయకపోవడంతో నీళ్ళు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యలను రెండురోజుల్లో పరిష్కరించక పోతే నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి యుగందర్ పొన్నా ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు,కమిటీసభ్యులు,గ్రామస్థులు కలిసి ధర్నా చేయుటకు కూడా సిద్దంగా ఉన్నామని తెలిపారు.

## ధర్మరాజుల ఆలయానికి శాస్త్రవేత్త విరాళం

కార్వేటినగరం,జూలై 28 ప్రభాతవార్త:



కార్వేటినగరం శ్రీద్రౌపదీసమేత ధర్మరాజుల ఆలయానికి ఓ శాస్త్రవేత్త విరాళం అందించారు. కార్వేటినగరంకు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త (అమెరికా టెక్సాస్) డాక్టర్ జగదీశ్వరన్ వారి శ్రీమతి రేఖలు రూ.2,87.000 విలువ కలిగిన 5సవరాల ఒక గురుగింజ బంగారును అమ్మవారికి బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సోమనాథ్, సభ్యులుకృష్ణయాదవ్,బాబుమేస్త్రి, విజయ్‌కుమార్‌పిళ్లై ,హేమాద్రిలు పాల్గొన్నారు.

## భీమినేని చిట్టిబాబును సత్కరించిన దేశం నాయకులు

కార్వేటినగరం,జూలై 28 ప్రభాతవార్త:



గంగాధరనెల్లూరు నియోజకవర్గ కన్వీనర్, రాష్ట్రనాయకులు భీమినేని చిట్టిబాబు జన్మదినాన్ని పురస్కరించుకొని దేశం నాయకులు సత్కరించారు. కార్వేటినగరం మండలం తెలుగుదేశంపార్టీ నాయకులు పార్లమెంటు మైనారిటీసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరి కె.సందాని, నియోజకవర్గ బి.సి.సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మాదాసి మోహన్‌లు శాలువలతో సత్కరించారు.

## 17వ వార్డులో 'జనంతో జనసేన' కార్యక్రమం

తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 28 ప్రభాతవార్త:



శుక్రవారం నగరంలోని 17వ వార్డు గోపాలరాజ్‌కాలనీ వినాయకుడి గుడి పరిసర ప్రాంతాల్లో 'జనంతో జనసేన' కార్యక్రమం జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో భాగంగా జనసైనికులు ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఇందులో ప్రధానంగా కరెంటు,డ్రైనేజీ సమస్యలు ఎదుర్కొంటు న్నట్లు అక్కడి ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు అధ్యక్షుడు మనోజ్,జనసైనికులు సుభాషిణి,హేమకుమార్,లక్ష్మి, చందన,రాజేష్ ఆచారి, కొండా రాజమోహన్,గుట్టా నాగరాజు,వినోద్,రమేష్ నాయుడు, రాహుల్, ఆదికేశవులు,దోలా కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

## టిసిసి నూతన అధ్యక్షుడుకి సన్మానం

తిరుపతి,జులై 28ప్రభాతవార్త:



తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన మోహన్‌కుమార్‌రాజును క్షత్రియసంఘం, టిటిడి క్షత్రియ సంఘం నాయకులు అభినందించారు. రాయలసీమ ఏజెన్సీస్ వ్యవస్థాపకుడు మోహన్‌కుమార్‌రాజు అన్ని వర్గాల వారిని, రాజకీయాల కతీతంగా తనవంతుగా సేవచేస్తారని కొనియాడారు. ఈ సందర్భంగా క్షత్రియ సంఘం నాయకులు గుండ్రాజుసుకుమార్‌రాజు, రుక్మాంగధరరాజు, దామోదర్ రాజు, నవీన్‌కుమార్‌రాజు, గురుప్రసాద్‌రాజు, వెంకటేశ్వర్లురాజు, రమేష్‌రాజు, రంగరాజు, నాగరాజు తదితరులు కలసి ఆత్మీయంగా మోహన్‌రాజును సన్మానించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శుకబ్రహ్మాశ్రమం సారధ్యంలో సాధన శిబిరాలు

-విద్యాస్వరూపానందగిరి స్వామి

శ్రీకాళహస్తి,జూలై 28 ప్రభాతవార్త :



శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన శుకబ్రహ్మాశ్రమంలో ఈనెల 29 నుంచి ఆగస్టు 1 వరకు యోగా, భగవద్గీత సాధన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి శుక్రవారం తెలిపారు.ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు మానవుని జీవన సరళిని మార్చుటకు ఆరోగ్య సూత్రాలను పాటించుటకు యోగా సాధన ఎంతో అవసరమని భావించి ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. నాలుగు రోజుల శిక్షణా శిబిరాలో పాల్గొనేవారికి బస సదుపాయంతో పాటు భోజన వసతులు కల్పించినట్లు వివరించారు. నిత్య కార్యక్రమాలకు సంబంధించి స్వామి వివరించారు.

## కాట్రకాయల గుంట కన్నీళ్లు పాలకులకు తెలియదా? : సుధీర్‌రెడ్డి

ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్),జూలై 28 ప్రభాతవార్త :



మండలంలోని పంగూరు పంచాయతీపరిధిలోని కాట్రకాయల గుంట గ్రామంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి మీ అశీర్వాదం కోసం ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమం నిర్వహించారు.ఈ గ్రామంలో తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప తరువాత పాలనలో కాట్రకాయల గుంట గ్రామస్థుల కన్నీళ్లు పాలకులకు కనబడటం లేదా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం రాబోవు ఎన్నికల్లో సిద్దం చేసిన మినీ మెనిఫేస్టోను,'సూపర్ సిక్స్' పథకాలను వివరించారు. మహిళల అభివృద్ధికి రూపొందించిన పథకాలు,యువత, బిసిలకు సంబంధించిన పథకాలను గతంలో అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన సమాచారాన్ని కరపత్రాల ద్వారా ముద్రించి అందిస్తున్నారు. ఆయనతో పాటు మండలనాయకులు ధనంజయులు నాయుడు, పొన్నారావు,చెంచయ్యనాయుడు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## పర్యావరణ పరిక్షణకు మొక్కలు పెంచాలి : డిప్యూటీ సీఎం

వెదురుకుప్పం, జూలై 28 ప్రభాతవార్త :



పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి పెంచవలసిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని రాష్ట్ర డిప్యూటీ సీఎం నారాయణస్వామి పేర్కొన్నారు.ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం పురష్కరించుకుని శుక్రవారం మండలంలోని తిరుమలయ్యపల్లె సచివాలయం పరిధిలోగల కొండకిందపల్లె అంగన్‌వాడి కేంద్రం వద్ద మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి చక్కగా ఉండి మానవ మనుగడ సాఫీగా సాగడంకు మొక్కలు క్రియశీలక పాత్ర పోషిస్తున్నాయిని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడి నాగరాణి, మండల వైసీపీ అధ్యక్షులు కామసాని పద్మనాభ రెడ్డి, ఎంపిడివో సుధాకర్‌రావు, ఎపియం కవిత, ఎపివో ఇందు, నాయకులు హేసుందర్ రెడ్డి, నరసింహ రెడ్డి, గోవింద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పేదల కోసమే : ఎంపీపీ

వెదురుకుప్పం, జూలై 28 ప్రభాతవార్త :



జగనన్న సురక్ష పథకం పేదల కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చారని ఎంపీపీ నాగరాణి పేర్కొన్నారు. మండలంలోని పాతగుంటలో శుక్రవారం జగనన్న సురక్ష పథకం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలు సంతోషంగా ఉండలనే పథకాలు తీసుకురావడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భువనశ్వరి, రెండవ వైస్ ఎంపీపీ విజయ, డిప్యూటీ తహశీల్దార్ కోమల, అధికారులు. లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణకు మొక్కులు పెంచాలి

వెదురుకుప్పం, జూలై 28 ప్రభాతవార్త :



ప్రకృతి పరిరక్షణ అందరు బాధ్యతగా తీసుకోవాలని వెదురుకుప్పం సర్పంచ్ శిల్పా శంకర్ పేర్కొన్నారు. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్స వం పురష్కరించుకుని మండల కేంద్రం లోని రైతు బరోసా కేంద్రం, మహిళ సమాఖ్య కార్యాలయం, ఉపాధిహామి కార్యాలయం వద్ద మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతిని కాపాడి పర్యవరణ పరిరక్షించడంలో కీలక పాత్ర మొక్కలు పోషిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగరాణి,మాజీ సర్పంచ్ నీరజా రాధాకృష్ణరెడ్డి, వెదురుకుప్పం డీడీవో వెంకటేష్, అగ్రికల్చర్ అసిస్టెంట్ దయాకర్, సచివాలయ సిబ్బంది మణి,వాలంటీర్లు హేమలత, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ ద్రోహి జగన్ : గాలి భానుప్రకాష్

-ఒక్క జీవోతో సీమలో 102 సాగునీటి ప్రాజెక్టులు రద్దు చేశాడు

-జగన్‌పోతేనే రాయలసీమ బాగుపడుతుంది

నగరి, జూలై 28 ప్రభాతవార్త:



రాయలసీమలో ఎన్నో ఇరిగేషన్ ప్రాజెక్టులు రద్దు చేసి రాయలసీమ ప్రజలకు జగన్మోహన్‌రెడ్డి తీవ్ర ద్రోహం చేశారని నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి తెలుగుదేశం కృషి చేసిందని, సీమ ప్రాజెక్టుల కోసం రూ.12411 కోట్లు పెట్టారని, మరల అధికారంలోకి వచ్చుంటే అన్నీ ప్రాజెక్టులు పూర్తి చేసి వ్యవసాయాన్ని సస్యశ్యామల చేసేవారని తెలిపారు. వైసీపీ పాలనలో రాయలసీమ ప్రాజెక్టులకు కేవలం రూ.2011 కోట్లు ఖర్చు పెట్టి సీమ రైతులకు అన్యాయం చేశారని పేర్కొన్నారు. తెలుగు గంగ ప్రాజెక్టుకు టీడీపీ 2014-19 కాలంలో రూ.504 కోట్లు ఖర్చు పెట్టామని, అధికారంలోకి వస్తే 2020 నాటికి పూర్తిచేస్తామన్న జగన్ హామీ ఏమైందో సమాధానం చెప్పాలి. హంద్రీనీవా ప్రాజెక్టుకు తెలుగుదేశం హయాంలో రూ.4182 కోట్లు ఖర్చు చేస్తే వైసీపీ కేవలం రూ.515 ఖర్చు పెట్టి, 2020 నాటికి పూర్తి చేస్తామన్న హామీ ఏమైనట్లు, గాలేరు-నగరి ప్రాజెక్టు నిర్మాణం కోసం టీడీపీ ప్రభుత్వంలో రూ.1546 కోట్లు ఖర్చు పెడితే, వైసీపీ కేవలం 443 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి వదిలేసింది. రాయలసీమలోని 102 ప్రాజెక్టుల పనులు ఆపేసి కాంట్రాక్టు సంస్థలకు బ్యాంకు గ్యారంటీలు వెనక్కి ఇచ్చేశారు. సీమ ప్రాజెక్టుల పనులు ఆపేసిన వారు రాయలసీమ ద్రోహి కాక, రక్షకుడు అవుతాడా...? జగన్ పాలన పోవాలి, తెలుగుదేశం వస్తేనే రాయలసీమ న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు.

## శ్రీ మూలస్థాన ఎల్లమ్మకు పొంగళ్ళు

చంద్రగిరి, జూలై 28 ప్రభాతవార్త:



చంద్రగిరి పాతపేటలోని దిగువవీధి వాసులు శుక్రవారం (పెద్దబలి) శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారికి పొంగళ్ళు సమర్పించుకుని తమ మ్రొక్కులు తీర్చుకున్నారు. శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పాలక మండలి మాజీ చైర్మన్, పినపెద్ద పాకాల సతీష్‌కుమార్‌రెడ్డి, పెద్దకాపు యారాశి మదన్‌మోహన్ రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో దిగువవీధి మహిళలు అమ్మవారికి మ్రొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఆలయ ఆవరణలో పొంగళ్ళు తయారు చేసుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

## అమ్మవారి భక్తులకు వీరంగారి మంజునాథ్ రెడ్డి అన్నదానం

చంద్రగిరి, జూలై 28 ప్రభాతవార్త:

సత్యప్రమాణాలకు నెలవై కొలువుదీరిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి ఆలయంలో శుక్రవారం అమ్మవారి భక్తులకు వీరంగారి మంజునాథ్‌రెడ్డి కుటుంబం అన్నదానం జరిపించారు. భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడంలో ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ఈఓ పుట్టా రామకృష్ణారెడ్డి చేస్తున్న కృషి అభినందనీయన్నారు. అంతకు ముందు అమ్మవారి దాతలకు, వారి కుటుంబ సభ్యులకు దర్శన ఏర్పాట్లు గావించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

**తిరుపతి (క్రీడ), జులై 28 ప్రభాతవార్త :** తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాల సెట్విన్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవంపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సెట్విన్ సిఇఓ డా. మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా పర్యావణాన్ని కాపాడవల్సిన బాధ్యత మనమందరిపై యున్నది, అంతరించిబోయో ప్రమాదంలో ఉన్న మొక్కలు , జంతువులను రక్షించడం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ మనమందరం బాధ్యత వహించాలన్నారు. శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శన శాల సివిల్ సర్జన్ డాక్టర్. అరుణ్, మాట్లాడుతూ మనకు ఎంతో మనకు పవిత్రమైన దినమని ఎందుకు అంటే ఈ రోజు ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యాసంస్థల అధ్యాపకులు, సెట్విన్ కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

## సూట్స్ హెల్త్ ఆఫ్ లాంచ్ ప్రారంభించిన వైస్ ఛాన్సలర్

తిరుపతి (విద్య), జులై 28 ప్రభాతవార్త :




తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. భారతి చేతుల మీదుగా సూట్స్ హెల్త్ ఆఫ్ లాంచ్ నిర్వహించారు. ఈ సూట్స్ హెల్త్ యాప్ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. స్యూట్స్ హెల్త్ యాప్ ప్రజలకు ఆరోగ్యపరమైన అత్యవసర సమయాల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి. భారతి హర్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూట్స్ కేర్ నెట్వర్క్ యొక్క తిరుపతి బ్రాంచ్ ఇంచార్జ్ కార్తిక్ చల్లకొలుసు, సూట్స్ టీమ్ సభ్యులు, స్ప్రెడ్ స్మైల్స్ పౌండేషన్ యొక్క ఫౌండర్ రమ్య, వారి వాలంటీర్స్ కూడా పాల్గొన్నారు.

## పద్మావతీ అమ్మవారికి ఘనంగా ఊంజల్‌సేవ



**నారాయణవనం, జూలై 28 ప్రభాతవార్త :** నారాయణవనం లోని కల్యాణ వెంకటేశ్వరుని ఆలయంలో శుక్రవారం భక్తుల సందడి అధికమైంది. అంతకు ముందు అమ్మవారిని,స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొలిపి సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. టిటిడి అధికారులు భక్తులకు అమ్మవారి ప్రసాదాలను అందించారు.

## ఇఓపిఆర్‌డి ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకుల క్లోరినేషన్

-వార్త కథనానికి స్పందన

**నారాయణవనం, జూలై 28 ప్రభాతవార్త :** మండలంలోని అరణ్యకండ్రిగ, వెత్తలతడుకు, కల్యాణపురం పంచాయతీల్లోని వాటర్‌ట్యాంకును ఇఓపిఆర్‌డి డాక్టర్ వేణయ్య శుక్రవారం దగ్గరుండి క్లోరినేషన్ చేయించారు. శుక్రవారం వార్త దినపత్రికలో క్లోరినేషన్‌కి నోచుకొని వాటర్ ట్యాంకులు అనే శీర్షికన వార్త ప్రచురితమైనది. ఈ వార్త కథనానికి స్పందించిన ఇఓపిఆర్‌డి డాక్టర్ వేణయ్య శుక్రవారం మండలంలోని మూడు వాటర్‌ట్యాంకులను శుభ్రం చేయించారు. బ్లీచింగ్, ఫినాయిల్‌తో శుభ్రం చేయించారు. మిగిలిన వాటిని కూడా శు భ్రం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సుజన, సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లెబాట ప్రజా సమస్యలను నెలలోగా పరిష్కరించాలి

## -జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

**కుప్పం, జూలై 28 ప్రభాతవార్త :**



కుప్పం నియోజకవర్గంలో రాష్ట్ర అటవీ,గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ భరత్‌లు చేపట్టిన పల్లెబాట కార్యక్రమంలో భాగంగా ప్రజలనుంచి వచ్చిన సమస్యలను ఆగస్టు 30వతేది లోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఆర్అ ండ్‌బి అతిథిగృహంలో ఎమ్మెల్సీ భరత్, ఆర్డీఓ శివయ్యతో కలసి జిల్లా, మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పల్లెబాట అర్జీలను శాఖల వారీగా అధికారులకు అందించడం జరుగుతుందన్నారు. ఆయా శాఖలకు సంబంధించి సమస్యల పరిష్కారంకు జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అధికారుల పరిధిలో పరిష్కారం కాని అర్జీలను జిల్లా కలెక్టర్ దృష్టికి తేవాలన్నారు. రెవెన్యూ, పింఛన్లు, ఇళ్లు, రైతు భరోసా, ఇళ్ల పట్టాలు,భూములు, సిసి రోడ్లు, స్మశాన వాటికలు, రేషన్‌కార్డులు, విద్యుత్, అసైన్మెంట్ భూముల వంటి సమస్యలు వచ్చాయన్నారు. వీటిని అధికారులు నెలలోగా పరిష్కరించాలని ఆదేశించారు. కుప్పం నియోజకవర్గంకు తాగు,సాగునీరు అందించుటకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్సీ భరత్‌లు ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు. ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ రాష్టట మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుప్పంలో చేపట్టిన పల్లెబాట అర్జీలను పరిష్కరించుటకు జెసి రావడం సంతోషకరమన్నారు. అధికారులు ఏదేని సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తేవాలన్నారు. కుప్పంలో చాలామందికి గృహాలు పెండింగ్‌లో ఉన్నాయని ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. బిఎల్‌ఒలు ఓటర్ల జాబితాను తప్పులు లేకుండా రూపొందించేలా ఆదేశాలు ఇవ్వాలని జెసిని కోరారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, జడ్పీ సిఇఒ ప్రభాకర్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి తులసి, డ్వామా పిడి గంగాభవాని, హౌసింగ్ పిడి పద్మనాభం , డిపిఓ లక్ష్మి, ఎస్ఎస్ఎ పిఓ వెంకటరమణారెడ్డి, డిఇఒ విజయేంద్రరావు, ఎస్ఇలు చంద్రశేఖరరెడ్డి, శంకర్‌బాబు, మండల కన్వీనర్ హెచ్‌ఎం మురుగేష్, పరిశీలకుడు రెడ్డెప్ప, మంత్రి పిఎ తుకారాం, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో అమృతవస్తు నిర్మాణ సంస్థ అధినేతలు

-బంగారు రుద్రాక్షల వితరణ

**శ్రీకాళహస్తి,జూలై 28 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తీశ్వరుని సేవలో శుక్రవారం బెంగుళూరు వాస్తవ్యులు అమృత వస్తు నిర్మాణాల సంస్థ అధినేత రాజసుధాకర్ కుటుంబసభ్యులతో హాజరయ్యారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆదేశాలతో ఆలయ సిబ్బంది దక్షిణ గోపురం వద్దస్వాగతం పలికారు. వేదపండితుల వేద మంత్రాలతో మేళ తాళాలతో స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు.వారు స్వయంభువుగా వెలసిన ముక్కంటీశునికి 'బంగారు రుద్రాక్షలను' వితరణ చేసారు. దాని విలువ రూ.5.75లక్షలు ఉంటుందని వివరించారు.ఈ సందర్భంగా ఛైర్మెన్ శ్రీనివాసులు సూచనతో స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. దర్శనాల అనంతరం వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ఆశీర్వదించారు.ఏర్పాట్లను టెంపుల్ ఇన్స్ పెక్టర్ సుదర్శనం నాయుడు,సుదర్శనం రెడ్డి ఆలయాధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల లిస్టును క్షుణ్ణంగా పరిశీలించండి

ఓటరు నమోదు అధికారి హరిత

**తిరుపతి కార్పొరేషన్, జూలై 28, ప్రభాతవార్త**



తిరుపతి నగరంలోని ఓటర్ లిస్టుపై వచ్చిన ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించాలని తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి నియోజకవర్గం ఓటరు నమోదు పరిశీలన అధికారులతో శుక్రవారం కమిషనర్ హరిత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెల్లి ఓటర్ లిస్టును పూర్తి స్థాయిలో పరిశీలించాలన్నారు. ఇకపై ప్రతి బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల సర్వేపై ఇంటింటికి వెల్లేటప్పుడు బూత్ లెవల్ ఆఫీసర్స్ తమ వెంట గుర్తింపు పొందిన జాతీయ రాజకీయ పార్టీల తరుపున నియమించిన బూత్ లెవల్ ఏజెంట్స్‌లకు సమాచారం ఇచ్చి తమతో తీసుకెల్లాల చూడాలన్నారు. ఇప్పటికే టిడిపి పార్టీ తరపున పంపించిన బిఎల్ఎలను కొన్ని ప్రాంతాల్లో సర్వేకు వెల్లేటప్పుడు, సరైన సమాచారం ఇవ్వడం లేదని తెలపడం లేదనే పిర్యాదులు చేసిన విషయాన్ని కమిషనర్ ప్రస్థావిస్తూ బిఎల్ఎలు ఇకపై బిఎల్ఓలకు ఖచ్చితంగా సమాచారం అందివ్వాలని, ఈ విషయం పై సూపర్‌వైజర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, తిరుపతి నియోజకవర్గంలో ఇంటింటికి జరిగే ఓటర్ల సర్వేకు వెల్లేటప్పుడు, ఇప్పటికే వైసిపి, టిడిపిల తరుపున రెకమెండ్ చేసిన బిఎల్ఎలకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో తిరుపతి నియోజకవర్గం ఏఇఆర్‌ఓలు అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ జీవన్, 26 మంది ఓటర్ నమోదు పరిశీలకులు పాల్గొన్నారు.

## జాతరకు వచ్చి..అనంతలోకాలకు..

గంగకాలువలో పడి ప్రైవేటు బ్యాంకు ఉద్యోగి మృతి

**తొట్టంబేడు, జూలై 28 ప్రభాతవార్త :**



జాతరకు వచ్చి ఓ ప్రైవేటు బ్యాంకు ఉద్యోగి తెలుగుగంగ కాలువలో పడి మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం మళ్ళావర్పాడు గ్రామానికి చెందిన డి.శ్రీనివాస రావు కుమారుడు డి.వెంకటనరేంద్ర(32) బెంగుళూరులోని ఓ ప్రైవేటు బ్యాంకులో పనిచేస్తున్నాడు. మండలంలోని తంగేళ్ళపాళెంలో ఉంటున్న తన స్నేహితుడు చెంచురత్నం గ్రామంలో జరిగే జాతరకు రావాలని ఆహ్వానించగా వెంకటనరేంద్ర తన భార్య సరిత, కుమార్తె(4)లతో కలసి తన మిత్రుని ఇంటికి వచ్చారు. గురువారం సాయంత్రం నాలుగుగంటల ప్రాంతంలో గంగ కాలువ వద్దకు వెళ్ళి కాళ్ళు కడుగుకునేందుకు వెళ్ళగా ప్రమాదవశాత్తు జారి గంగకాలువలో పడిపోయాడు. దీంతో అతనితో వచ్చిన మిత్రులు అరచినా ప్రయోజనం లేకపోవడం, మరో వైపు గంగకాలువలోపడిన నరేంద్రకు ఈత రాకపోవడంతో ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిలో కొట్టుకుపోయాడు. దీంతో సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించడంతో పాటు గ్రామస్తులు కాలువ వద్దకు చేరుకుని గాలించినా ప్రయోజనం లేకపోవడంతో చిట్టత్తూరు సమీపంలో ఉన్న గంగ కాలువ వద్ద మృతదేహం తేలడంతో వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించి కేసునమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు. జాతరకు వచ్చి తన భర్తను కోల్పోయానని భార్య సరిత రోదన వర్ణనాతీతం.

## రెండోరోజు కొనసాగిన విద్యుత్ ఉద్యోగుల ఆందోళన

**శ్రీకాళహస్తి, జూలై 28 ప్రభాతవార్త :**




విద్యుత్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ శ్రీకాళహస్తి-చెన్నై రోడ్డు వద్ద ఉన్న విద్యుత్‌సబ్‌స్టేషన్ వద్ద భోజన విరామసమయంలో నల్లబ్యాడ్జీలు ఆందోళన, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగసంఘ నాయకులు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్, కార్మికులు, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డైరెక్ట్ పేమెంట్ మరియు సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జెఎల్ఎం గ్రేడ్-2కు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అమలుచేయాలని జెఎల్ఎం గ్రేడ్ 2 ఉద్యోగులను క్రమబద్ధీకరించి మరియు పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలును అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఎ బకాయిలు వెంటనే చెల్లించాలని, ఏకసభ్య కమిషన్‌ను రద్దు చేసి, పిఆర్‌సి-2022 వెంటనే అమలు చేయాలన్నారు. ఎస్‌పిలు, పిపిలు లేకుండా అందరికీ ఒకే మాస్టర్‌స్కేల్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 10 వరకు దశలవారీగా తమ డిమాండ్లను పరిష్కరించే వరకు ఉద్యమం తప్పదన్నారు. నిరసనలో డిఈఈలు సతీష్‌బాబు, ఎఈఈలు కృష్ణయ్య, కుమార్‌బాబు, విశ్రాంత ఎఈఈ రామయ్య, పలువురు విద్యుత్ ఉద్యోగులు,లైన్‌మ్యాన్‌లు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించమే ధ్యేయం

-డిప్యూటీ సీఎం నారాయణస్వామి

**వెదురుకుప్పం,జూలై 28 ప్రభాతవార్త :**



అర్హతకలిగిన ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రూపొందించడం జరిగిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం నారాయణస్వామి పేర్కొన్నారు. మండలంలోని తిరుమలయ్యపల్లె సచివాలయం పరిధిలో శుక్రవారం సర్పంచ్ భారతి, ఎంపీటీసీ హరిల ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా షికారీ కాలనీ, గుర్రంవారి కండిగ, పెద్దబయలు గ్రామాల్లో గడప గడపకు వెళ్ళి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల కరత్రాలు అందించి ప్రయోజనాల పై ప్రశ్నించి తెలుసుకున్నారు. షికారీ మహిళలతో మాట్లాడి సంక్షేమ పథకాల అందుతున్న తీరు తెలుసుకో వడంతో పాటు వారి సమస్యలు తెలుసుకున్నారు. వెంటనే వారి సబస్యలు పరిష్కరించాలని అధికారలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు కామసాని పద్మనాభ రెడ్డి, ఎంపీపీ నాగరాణి, జడ్పీటిసి చలం పాళ్యం సుకుమార్, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి బండి గోవర్ధన్ రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్ రెడ్డి, నాయకులుబట్టే సుబ్రమణ్యం,వెంకట రెడ్డి, రాము,రామకృష్ణ రెడ్డి, ధనంజేయులు రెడ్డి, ఎంపిడివో సుధాకర్‌రావు, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎపియం కవిత, ఎపివో ఇందు, ట్రాన్స్‌కో ఏఇ రామాంజనేయులు,హౌసింగ్ ఏఇ వృధ్వీ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష విజయవంతం పట్ల ఎమ్మెల్యే కృతజ్ఞతలు

**నారాయణవనం, జూలై 28 ప్రభాతవార్త :**

నారాయణవనం మండలంలో ఈనెల 1వ తేది ప్రారంభమైన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు, సచివాలయం సిబ్బందికి, రాజకీయ నాయకులకు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం మండలంలోని కీళగరం సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన తర్వాత మండలంలో దశల వారికి కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయడం ఆనంద పడ్డ విషయమన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా లబ్దిదారులు దరఖాస్తు చేసుప్తున్న 11 రకాల సర్టిఫికేట్లను ఉచితంగా పొందుతున్నట్టు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పి దివాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి పి సుదర్శన్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఊరప్ప, ఎంపిటిసి రవి, మండల వైకాపా కన్వీనర్ ఇ సొరకాయులు, మండల సచివాలయం కన్వీనర్ కె బాబు, మాజీ నెడ్‌క్యాప్ ఛైర్మన్ ఆర్‌డి ఏకాంబరం, మాజీ ఎంపిపి అన్నాదొరై, ఇన్‌చార్జీ ఎంపిడిఓ గుణశేఖర్, ఎఇ శోబారాణి, వెలుగు ఎపిఎం మమత, ఇజిఎస్ ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఓ సుకన్య, ఇటిపిఆర్‌డి డాక్టర్ వేణయ్య, పంచాయతీ ఇంచార్జీ కార్యదర్శి సుజన, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీసిటీ డైకీ పరిశ్రమ ఔధార్యం

-రామచంద్రాపురం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి

-రూ॥20.50లక్షల వ్యయంతో తరగతి గది, మరుగుదొడ్లు ఏర్పాటు

**సత్యవేడు, జూలై 28,ప్రభాతవార్త:**




శ్రీసిటీలోని డైకీ అల్యూమినియం ఇండియా లిమిటెడ్ పరిశ్రమ వితరణతో సత్యవేడు మండలంలోని రామచంద్రాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతన తరగతి గదిని నిర్మించారు. ఆసంస్థ కార్పోరేట్ సామాజిక భాద్యతలో భాగంగా రూ॥20.50 లక్షల వ్యయంతో తరగతి గది, మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు తరగతి గదిలో స్టూడెంట్ డెస్కులు, బెంచీలు ఏర్పాటు చేశారు. ఈపాఠశాలలో తరగతి గది, ఇతర వసతుల కొరత ఉండటంతో శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో డైకీ పరిశ్రమ యాజమాన్యం ఈవితరనకు ముందుకు వచ్చింది. పాఠశాల ప్రాంగణంలో శుక్రువారం నిర్వహించిన కార్యక్రమంలో డైకీ మేనేజింగ్ డైరెక్టర్ ఫుజివారా తోషియుకి నూతనంగా నిర్మించిన తరగతి గదిని లాంఛనంగా ప్రారంభించారు. ఇది తమ కంపెనీ చేపట్టిన మొట్టమొదటి సిఎస్ఆర్ కార్యక్రమంగా పేర్కొన్న ఆయన, శ్రీసిటీ ఫౌండేషన్‌తో కలిసి పరిసర ప్రభుత్వ పాఠశాలలో విద్యావసతులు పెంచేందుకు ఈతరహా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి డైకి పరిశ్రమ ఔధార్యాన్ని ప్రశంసిస్తూ, ప్రత్యేక కృతజ్ఞతలను తన ప్రకటనలో తెలిపారు.

ఈకార్యక్రమంలో సర్పంచ్ పార్వతి, శ్రీసిటీ కస్టమ్స్ రిలేషన్స్ వైస్ ప్రెసిడెంట్ రమేష్, సెక్యూరిటీ హెడ్ వై.రమేష్, శ్రీసిటీ ఫౌండేషన్ మేనేజర్ సురేంద్ర కుమార్, డైకీ డిప్యూటి డివిజినల్ మేనేజర్ గౌరవ్ భల్లా, హెచ్‌ఆర్ మేనేజర్ రఫీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డాలర్స్ పుట్టినరోజున పెట్రోల్ పై సబ్సీడీ ఆఫర్

-బారులు తీరి హర్షం వ్యక్తం చేసిన వాహనదారులు

**తిరుచానూరు, జులై 28, ప్రభాతవార్త :**



ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త డాలర్స్ దివాకర్ రెడ్డి తన పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. రియల్ ఎస్టేట్ రంగంలో రాణిస్తూ ఏపీ తెలంగాణ రాష్ట్రాలలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. ఎవరు ఏ సాయం కోరి వచ్చిన తాను ఉన్నానంటూ భరోసా కల్పించే గొప్ప వ్యక్తి ఆయనకు వచ్చిన ఆలోచన మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచడంతో వాహనదారులకు తన వంతు ఏదో ఒకటి చేయాలనే తపనతో 112 రూపాయిలు ఉన్న పెట్రోల్ లీటర్ ధరను ఆయన బర్తడేని పురస్కరించుకుని స్నేహితులు, అభిమానులు సబ్సీడితో వంద రూపాయిలకు ఇచ్చేలా వాహనదారులకు ఏర్పాటు చేశారు. తిరుచానూరు రోడ్డులోని అర్బన్ హాట్ పక్కనున్న కేజీఎన్ భారత్ పెట్రోల్ పంపు, చంద్రగిరి సమీపంలోని తొండవాడ వద్దనున్న శ్రీలక్ష్మి ఫ్యూయల్స్ (నయారా)లలో శుక్రవారం ఉదయం నుండి రాత్రి వరకు సబ్సీడీ పెట్రోలు వంద రూపాయలకే చంద్రగిరి తిరుపతి నియోజకవర్గం వితరణ చేసి డాక్టర్ సి దివాకర్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు, మిత్రుడు మునిరామ్ రెడ్డి, అనుచరులు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. సామాన్య ప్రజలకు తన వంతు సాయంగా 12 రూపాయిల సబ్సీడీతో ఒక రోజుంతా ఎన్ని వాహనాలు వస్తే అన్నిటికి ఒక్కొకరికి ఐదు లీటర్ల వరకు అందించారు. తిరుపతి డాలర్స్ గ్రూప్ ఆఫ్ ఛైర్మన్ డాక్టర్ సి.దివాకర్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని పురందర్ దాస్ కాంప్లెక్స్‌లోని ఆయన ఆఫీసులో ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి నియోజకవర్గాలకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, అభిమానులు సన్నిహితులు భారీగా తరలివచ్చారు. డాక్టర్ సి.దివాకర్ రెడ్డి స్థాపించిన డాలర్స్ గ్రూప్ ఏర్పాటు చేసి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పదవ సంవత్సర వేడుకలను 30వ తేదీ ఆదివారం చంద్రగిరిలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

## కన్నులపండువగా అమ్మవారి తిరుచ్చివాహనసేవ

**శ్రీకాళహస్తి, జూలై 28 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి శుక్రవారం రాత్రి స్వామిఅమ్మవార్ల దీపారాధన అనంతరం అమ్మవారి ఆలయం వెలుపల ఉన్న మండపంలో ఉన్న అమ్మవారి ఉత్సవమూర్తి జ్ఞానప్రసూనాంబికాదేవిని ఆలయంలోని అలంకార మండపంలో సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచ్చివాహనంపై కొలువుదీర్చి వేదమంత్రాలు, మంగళవాయిద్యాలనడుమ అమ్మవారికి ఆలయ ప్రాకారోత్సవం, తిరుచ్చి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేకహారతులిచ్చారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## గూడూరులో టీడీపీ మహాశక్తి రథం ప్రారంభం

**గూడూరు, జూలై 28 ప్రభాతవార్త :**



గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గూడూరు నియోజకవర్గంలోని టీడీపీ మహాశక్తి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో మహాశక్తి రథం ప్రారంభ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పాశం ఇంటి వద్ద నుంచి నడిచి వస్తున్న ఆయన వెంట దాదాపు వెయ్యిమంది నాయకులు, కార్యకర్తలు, తరలివచ్చారు. ఆయనకు జయజయ ధ్వానాలు పలుకుకుతూ బ్రహ్మరథం పట్టారు. పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌ను, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా ప్రకటించినందుకు చంద్రబాబుకు, లోకేష్‌కు జై అంటు నినాదాలు చేశారు. సునీల్‌కుమార్‌కు గజమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో పరిపాలన పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రప్రజలు బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ ప్రభుత్వంలో ఎక్కడా కూడా అభివృద్ధి చేసిన దాఖలాల్లేవన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శీలం కిరణ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లురాజు, వెంకటేశ్వర్లురెడ్డి, కిషోర్‌నాయుడు, ఏసుపోరు పెంచలయ్య, మట్టం శ్రావణిరెడ్డి, గుండాల భారతి, గుండాల లీలావతి, మహాశక్తి మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన పిడికిలి గంగమ్మ పుష్కర కుంభాభిషేకం

**పుత్తూరు, జూలై 28 ప్రభాతవార్త :**



పట్టణంలోని బజారు వీధిలో వెలసిన పిడికిలి గంగమ్మ (ఇరు కళ గంగమ్మ) పుష్కర కుంభాభిషేకం భక్తి ప్రవర్తలతో శుక్రవారం ముగిసింది. కుంభాభిషేకాన్ని రెండు రోజుల పాటు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, అలంకరణలు చేశారు. ఉదయం అయిదు గంటలకు ప్రాత కాలార్చన దీక్ష, హోమాలు, దుర్గాదేవి శ్రీ సూక్త, పురుష సూక్త, సరస్వతి సప్త దుర్గా గాయత్రి హోమం, జయాది హోమం, పూర్ణాహుతి కుంభోద్వాసన జరిగాయి. అనంతరం ఎనిమిది గంటలకు గోపూజ ఆలయ ప్రదర్శన, త్రిశూలములకు, మహా ద్వారానికి కుంభాభిషేకం, అలంకారం, అర్చన, నైవేద్యాలు, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలు, వేప తోరణాలతో అలంకరించారు. అమ్మవారికి ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందించారు. మంత్రి ఆర్.కె.రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి హాజరై అమ్మవారికి విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా గంగ జాతర కమిటీ సభ్యులు ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. మునిసిపల్ ఛైర్మన్ ఎ.హరి, వైస్ ఛైర్మన్ డి.జయప్రకాశ్, వైసిపి నాయకులు మోహనరెడ్డి, మునెయ్య, థియేటర్ మురళి, మాజీ ఎంపిపి డి.ఎన్.ఏలుమలై, రవిశేఖర రాజు, భాస్కర్‌రెడ్డి, శ్రీధర్‌రాజు, నారాయణబాబు, టిడిపి నాయకులు యుగంధర్, మురళీకృష్ణ, మాజీ కౌన్సిలర్ గోపి ఆచ్చారి,డి.ఎస్.గణేష్,నాగరాజు,బాబూరావు, విక్కీ రాయల్, గంగ జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం : ఎమ్మెల్యే

**ఓజిలి, జులై 28 ప్రభాతవార్త :**



అడుగడుగునా ఆత్మీయ పలికరింపులు, ఇంటింటా ఆశీర్వచనాలు ఎదురేగి స్వాగతాలు అందరి నోటా ప్రశంసల మధ్య పండగ వాతావరణంలో శుక్రవారం ఓజిలి మండలం లోని కురుగొండ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు ఘన స్వాగతం పలికారు.వైసిపి నాయకులు ఆరణి, దిలీప్ కుమార్‌రెడ్డి, గెడి వేణురెడ్డి, గెడి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ ప్రజలు, నాయకులు కార్యకర్తలతో ఘనస్వాగతం పలికారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దిగ్విజయంగా సాగింది. అందరిని పేరుపేరునా నవ్వుతూ పలకరిస్తూ, బాగున్నావా అమ్మా, బాగున్నావా అన్నా, బాగున్నావా అయ్య అంటూ ఒక ఆత్మీయుడులా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరామ సుబ్బయ్య, ఈవోపిఆర్డి షేక్ సిరాజ్, ఎంపిపి గద్దం అరుణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ భాషా, నాయుడుపేట సిఐ వైవి సోమయ్య, ఓజిలి ఎస్ఐ డి. ఆదిలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పాదర్తి హరినాథ్ రెడ్డి, దేశి రెడ్డి మధుసూధన్ రెడ్డి, ఉచ్చూరు హరినాథ్ రెడ్డి, ఫణీంద్ర రెడ్డి, యనమలగురవయ్య, పిండుకూరు మధు రెడ్డి, రాజారాం రెడ్డి, ఏపిఎం నిర్మల, ఏపివో ఉషారాణి, టిప మహేష్, పంచాయితీ కార్యదర్శి రమేష్ వాలంటీర్లు, పోలీసులు వివిధ శాఖల అధికారులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ వాతావరణాన్ని కలుషితం చేయకండి అంటూ -విసికి వినతి పత్రం అందించిన ఇంచార్జి మన్నూరు సుగుణమ్మ

**తిరుపతి క్రీడ, జులై 28 ప్రభాతవార్త :**



శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ క్యాంపస్‌ను తెలంగాణ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌గా మార్చకండని తిరుపతి టిడిపి ఇంచార్జి మన్నూరు సుగుణమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఎస్వీయూనివర్సిటీ వైస్ చాన్సలర్ రాజా రెడ్డికి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్‌లో నుంచి జూ పార్కు రోడ్డును కలుపుతూ నగర పాలక సంస్థ అధికారులు 10080 అడుగుల రోడ్ల ప్రతిపాదనలపై పోలీసు, ఎస్వీ యూనివర్సిటీ, టిటిడి ఉన్నతాధికారుల సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి సాధ్యసాధ్యాలు పరిశీలించి విద్యార్థిని విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ విజ్ఞప్తి చేసారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఎందరో విద్యార్థులకు సరస్వతి నిలయం, అనేక మంది టీచింగ్, నాన్ టీచింగ్, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగస్తులతో పాటు లేడీస్, జెంట్స్ హాస్టల్స్, ఉద్యోగస్తుల క్వార్టర్స్ హెల్త్ సెంటర్‌లు ఉన్నాయన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి కేటాయించిన స్థలం రోజు రోజుకు కర్పూర హారతిలా కరిగిపోతోందన్నారు. ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ పచ్చటి చెట్లతో సౌండ్ పొల్యూషన్ లేకుండా ఎందరో విద్యార్ధిని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మన రాష్ట్రంతో పాటు దేశ విదేశాలలో అత్యున్నతమైనటువంటి స్థానాలను అధిరోహించి ఎస్వి యూనివర్సిటీ పరపతిని పెంచుతున్నారన్నారు. ఎస్వీయూ క్యాంపస్‌లోకి భారీ వాహనాల రాకపోకలతో యాక్సిడెంట్లు జరిగే ప్రమాదం ఉంది, యూనివర్సిటీ క్యాంపస్‌లో పెద్ద రోడ్లు వేయడం కారణంగా అసాంఘిక శక్తులకు, ఎర్రచందనం అక్రమ రవాణాకు, ఆకతాయిలకు అడ్డాగా మారి మహిళలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్కె, నగర అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, ఆనంద్ గౌడ్, శేషాద్రి, వివేక, రజనీకాంత్, బుల్లెట్ రమణ, సురా సుధాకర్ రెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, చిన్న బాబు, మహేష్ యాదవ్, మన్నెం శ్రీనివాసులు, విశ్వనాథ్, రాజారాం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విదేశీవిద్య దీవెన బూటకం

-ఎస్‌సిలకు సిఎం జగన్‌చేసింది శూన్యం -కాంగ్రెస్ నేత చిట్టిబాబు

**తిరుపతి,జులై 28ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎస్సీలను ఉద్ధరిస్తున్నట్లు మాయమాటలు చెప్పడం తప్ప చేసిందేమీ లేదని, ఇందుకు విదేశీవిద్య దీవెన ఎస్‌సిలకు బూటకమని పిసిసి ఎస్‌విభాగం కోఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు విమర్శించారు . ఎస్‌సిఎస్‌టిలకు గత ప్రభుత్వాల కంటే వైసిపి ప్రభుత్వం అగ్రతాంబూలం అందిస్తోందని, వారి అభ్యున్నతికి రెడ్‌కార్పెట్ వేస్తోందని ప్రకటనలు తప్ప ఆచరణలో ఏమీ కనిపించడంలేదని దుయ్యబట్టారు. ఎస్‌సి కార్పొరేషన్ పెట్టినిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేశారన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ఎస్‌సిల బలోపేతానికి బాటలు వేస్తామని గత నాలుగేళ్ళలో కార్పొరేషన్ ద్వారా ఒక్కొరికి కూడా ఎలాంటి సహాయం చేయలేదని ఆరోపించారు. చివరికి విదేశీవిద్యాదీవెన పథకంలో కూడా ఎస్‌సిలకు మొండిచేయి చూపించారని మండిపడ్డారు. ఈ పథకం క్రింద గత సంవత్సరం 28మందికి మేలుచూకూరితే ఈ ఏడాది కేవలం ఐదుమందికి మాత్రమే విదేశీవిద్యాదీవెన నిధులు కేటాయించడం ఎస్‌సిల పట్ల సిఎం జగన్‌కు ఉన్న అభిప్రాయం ఏమిటో ఇట్టే అర్థమవుతుందన్నారు. దళిత విద్యార్థుల కలలను, ఆశలను నిబంధనల పేరుతో అణగదొక్కుతున్నారని గౌడపేరుచిట్టిబాబు విమర్శించారు. గత నాలుగేళ్ళలో రాష్ట్రంలో ఎస్‌సిలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు జరిగాయని, అక్రమకేసులు మాత్రం బాగా పెరిగాయని దీనికి వైసిపి పెద్దలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్‌సిలకు చేసింది తక్కువైనా ఎంతో చేశామని చెప్పుకోవడం దళితులను మభ్యపెట్టడమేనని మాయమాటలు నమ్మే ప్రసక్తేలేదన్నారు. రానున్న ఎన్నికల్లో ఎస్‌సిల ఆగ్రహాన్ని చవిచూడకతప్పదని ఆయన హెచ్చరించారు.

## రాయలసీమను అభివృద్ధిచేయడమే టిడిపి లక్ష్యం

**తిరుపతి,జులై 28ప్రభాతవార్త:**



రాయలసీమప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తెలుగుదేశం పార్టీ ఆశయమని, ఆ దిశగా పార్టీ అధినేత చంద్ర బాబు, యువనేత నారాలోకేశ్ కార్యాచరణ రూపొందించారని తెలుగుయువత రాష్ట్ర నాయకుడు ఆర్‌పి శ్రీనివాస్ తెలిపారు. మిషన్‌రాయలసీమ పై టిడిపి రూపొందించిన అంశాల కరపత్రాలతో ప్రజల్లోకి వెళ్లి విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. తిరుపతి నగరంలో శుక్రవారం ఉదయం ఆర్టీసి బస్టాండు, టిపి ఏరియా, ఆటోయూనియన్ నాయకులు, టీ వ్యాపారులు, ప్రజలతో మమేకమైన తెలుగుయువత నాయకులు ఆర్‌పి శ్రీనివాస్, శ్రీనివాస్‌యాదవ్, కరణం సందీప్, ఆరుణ్,గోపీ, కృష్ణ, వరుణ్, ఆర్‌కె మురళి, వెంకట్‌రెడ్డి, మనోజ్., నాగేంద్ర, శ్రీకాంత్‌తో కలసి కరపత్రాలను అందించారు. మిషన్ రాయలసీమ ప్రాధాన్యతను వివరించి,వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.